

# పలికే పుస్తకం

మండలి బుద్ధప్రసాదు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి

భారతదేశంలో గ్రంథాలయ శాస్త్ర నైపుణ్యం కలిగిన ఏకైక వ్యక్తి డాక్టర్ వెలగా వెంకటప్పయ్య ఇక లేరనే వార్త గ్రంథాలయోద్యమానికి శరాఘాతంలా తగిలింది. తెనాలి అయితానగర్‌లోని ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వెంకటప్పయ్య తన శేముషీ కృషితో హిమాలయోన్నత శిఖరమంత వ్యక్తిత్వాన్ని సంపాదించుకున్నారు.

గ్రంథాలయ పాలకుడిగా జీవితాన్ని ప్రారంభించి చివరిరోజు వరకు గ్రంథాల సేకరణ, భద్రతల గురించి, గ్రంథాలయాల అభివృద్ధి గురించీ తపిస్తూ, తెలుగు గ్రంథాలయ బోధనా శాస్త్ర పితామహుడిగా, గ్రంథాలయ శాస్త్రవేత్తగా వెంకటప్పయ్య చిరస్మరణీయుడయ్యారు. మారేపల్లి రామచంద్ర శాస్త్రి అచ్చ తెలుగులో గ్రంథాలయాన్ని 'పొత్తముల గుడి' అన్నారు. వెలగా వారు ఈ పొత్తముల గుడి ఎదుట ధ్వజస్తంభంగా నిలిచారు.



తెనాలిలో ఒక వీధికి ఆయన పేరు పెట్టి ఆంధ్రా ప్యారిస్‌గా ప్రఖ్యాతి వహించిన ఆ నగరం తన ఖ్యాతి నిలుపుకుంది.

నేను ఆంధ్రప్రదేశ్ భాషా సంఘం అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2012 ఉగాది పురస్కారంతో సత్కరించింది. కృష్ణాజిల్లా రచయితల సంఘం గత సంవత్సరం వెంకటప్పయ్యగారికి ఆలూరి బైరాగి పురస్కారం ఇచ్చి గౌరవించుకుంది. ఈ రోజున ఆ పురస్కారం అందించలేకపోతే ఆ అదృష్టం మాకు దక్కకుండా పోయేది.

అఖిల భారత ఆదర్శ పౌరగ్రంథాలయాల చట్టం రూపశిల్పి ఆయన. గ్రంథాలయ శాస్త్ర పాఠ్య గ్రంథాల రచయిత కూడా. తెలుగు ప్రముఖుల జీవిత చరిత్రల సేకర్త. ఆయన జీవితం, ఆయన మనోప్రవృత్తి, ఆయన వృత్తీ గ్రంథాలయోద్యమానికి అంకితమైనాయి. తానే ఒక నడిచే గ్రంథాలయంగా వెలుగొందారాయన. బహుశా ఆయన పరిశీలించని, లేదా చూడని తెలుగు గ్రంథం లేదంటే అతిశయోక్తి కాదు. వాఙ్మయ సూచీకరణ కోసం గ్రంథాలయ పాఠ్యపుస్తకాల రచయితగా ఆయనకు తెలుగులో వెలువడిన ప్రతి పుస్తకం గురించిన పరిజ్ఞానం ఉండేది. విజయవాడలో ఠాగూరు పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయటం వెనుక ఆయన కృషి, దీక్ష, పట్టుదలల గురించి ఎంతైనా చెప్పవచ్చు. ఆనాడు ఆయన తన ఉద్యోగం, తన జీతభత్యాల గురించి మాత్రమే ఆలోచించి ఉంటే, బహుశా ఠాగూరు పరిశోధనా కేంద్రం మనకు దక్కి ఉండేది కాదు. కృష్ణాజిల్లా గ్రంథాలయాధికారిగా ఆయన పనిచేసిన రోజుల్లో జిల్లాలోని వివిధ గ్రంథాలయాలలో ఉన్న అనేక అపురూప గ్రంథాలను తెచ్చి ఈ పరిశోధనా కేంద్రంలో మూడు బీరువాలలో భద్రపరిచారు. పుస్తకం విలువ తెలిసిన మనిషి ఆయన. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనేది ఎంత ఎదిగినా పుస్తకానికి మరణం లేదనీ, పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదనీ ఆయన దృఢంగా నమ్మేవారు.

సోవియట్ ఆహ్వానంపైన ఆయన మాస్కో సందర్శించారు. అక్కడ ఆయన చేసిన అధ్యయనం ద్వారా 'లెనిన్ గ్రంథాలయ విధానం', 'లైబ్రరీ – సైంటిఫిక్ అండ్ టెక్నికల్ ఇన్ఫర్మేషన్' గ్రంథాలను ఆయన రాశారు. ఒక కొత్త విషయాన్ని

ఆయన అన్వేషించటం, దాని గురించి అపారమైన అనుభవాన్ని మేళవించి ఒక పుస్తకమో, ఒక వ్యాసమో రాయటం ఆయన నిత్యకృత్యం. ఆయన రాసిన పుస్తకాలన్నీ కలిపి అరవై వేల పేజీలయ్యాయంటే, ఆయన ఎంతటి అధ్యయనపరులో అవగతం అవుతుంది.

సర్వశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, కోదాటి నారాయణరావు, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతుల తరువాత ఈ తరంలో మొదటగా కనిపించే పేరు వెలగా వారిది. తనకు ముందుతరం స్వాతంత్ర్యోద్యమాన్నీ, గ్రంథాలయోద్యమాన్నీ కలిపి ప్రజాచైతన్య స్ఫూర్తి కోసం ఉద్యమించారు. వెలగా వారు గ్రంథాలయోద్యమాన్ని ఆచరణలోకి తెచ్చారు. గ్రంథాలయ ఆదర్శాలకు సంబంధించిన మన ఊహల్ని భూమార్గం పట్టించారు. వారి నేతృత్వంలో విస్తరించిన భవనాలు, భద్రపరిచిన గ్రంథాలే అందుకు సాక్షి. రేపల్లె, తెనాలి, గుంటూరు, ఒంగోలు, కడప, మచిలీపట్టణంలో గ్రంథాలయ భవనాల నిర్మాణంలో ఆయన పాత్ర గొప్పది. కోదాటి నారాయణరావు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా ఉన్న కాలంలో ప్రైవేటు గ్రంథాలయాలకు కూడా ప్రభుత్వ నిధులు అందేలా కృషిచేశారు.

రాజా రామమోహన్‌రాయ్ గ్రంథాలయ ఫౌండేషన్, కేంద్ర సాహిత్య అకాడెమీలలో సభ్యుడిగా ఆయన శ్రమ చిరస్మరణీయమైంది. రాష్ట్రంలో ప్రముఖ గ్రంథాలను మైక్రోఫిల్ములను తీయటం, డిజిటలైజేషన్, ఆధునిక పద్ధతుల్లో గ్రంథాలను భద్రపరచటం లాంటి కార్యక్రమాలు అమలుకు వెలగా వారి కృషి ఎంతైనా ఉంది.

బాల సాహిత్యరంగంలో కూడా వెలగా వారి కృషి ఉంది. తెలుగు బాలల రచయితల సంఘం వ్యవస్థాపక కార్యదర్శిగా బాల సాహితీవేత్తలకు ఒక స్ఫూర్తిని కలిగించారు. బాలల అకాడమీలో సభ్యుడిగా ఉన్న కాలంలో ఆయనతో నాకు గల సాన్నిహిత్యం మరువలేనిది. కడపలో పనిచేస్తున్నకాలంలో ఆయన జానపద రంగం మీదకు దృష్టి మళ్లించారు. దాదాపు మూడు వేల పొడుపు కథలు సేకరించి పుస్తకంగా తెచ్చారు.



సాహిత్య అకాడమీ ఇంకా బాగా పని చెయ్యాలి

జి.వి. కృష్ణారావు సెమినార్‌ను నిర్వహించాలి

అవును –

ఇవాళ ఆయన ఉత్తరం రాలేదు

ఆయన చనిపోయారంటే

నేనే కాదు ఆయనా నమ్మడు

కాని

ఇవాళ వాకింగ్ కోసం

లేవలేదాయన

కాబట్టి నమ్మక తప్పదు !

ఒక్కమాటలో చెప్పాలంటే

వావిలాల మరోసారి మరణించాడు

(30–12–2014)

# ఇవాళ ఆయన ఉత్తరం రాలేదు

డా॥ ఎన్. గోపి

ఆయన చనిపోయారంటే
నేనే కాదు
ఆయనా నమ్మడు

మొన్న ఫోన్లో మాట్లాడాడు
రోజుకో ఉత్తరం రాసేవాడు
ఇవాళ ఆయన ఉత్తరం రాలేదు

ఎన్నో చెయ్యాలని తాపత్రయం
లైబ్రరీల్లో పుస్తకాల సంఖ్య పెరగాలి
పిల్లల సాహిత్యం కోసం
కొత్త తరహా ఆలోచనలు సాగాలి
తెలుగువారి సమగ్ర సాహిత్యచరిత్ర రావాలి



ఎక్కడ ఏ చిన్న అచ్చు తప్పు కనిపించినా ఆయన సహించేవారు కాదు. తెలుగు పేర్లను హలంతంగా రాయటాన్ని వ్యతిరేకించేవారు. ప్రసాదు... ఇలా 'డు, ము, ఉ'లు చేర్చి రాయాలనేవారు. వైద్యులు, పరిశోధకులకు తమ పేర్ల ముందు డాక్టర్ అని రాయవద్దనీ, డాక్టరు అని స్పష్టంగా రాయమనేవారు. భాషాపరమైన సంస్కరణలంటే వర్ణాలను తగ్గించటం కాదనీ, ఎలాంటి పదాన్నయినా ఉచ్చారణకు తగ్గట్టుగా తెలుగులో రాయటానికి కొత్త వర్ణాలను అవసరం అయితే రూపొందించుకోవాలని అనేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పుస్తకాభివృద్ధికి తోడ్పడాలే గానీ, పుస్తకానికి ప్రత్యామ్నాయం కారాదనేది ఆయన సిద్ధాంతం. పనికిరాని పుస్తకాలంటూ ఉండవనీ, అచ్చయిన ప్రతి కాగితంలోనూ ఎంతో కొంత సమాచారం ఉంటుందనీ, దాన్ని గ్రహించగలగాలని ఆయన నమ్మేవారు. వెలగా వారి అదృశ్యంతో తెలుగు నేల ఒక వెలుగు రేఖని కోల్పోయింది. ఒక నడిచే పుస్తకం, ఒక పలికే అక్షరం, ఆత్మీయంగా పిలిచే ఒక పిలుపు అన్నీ మసకబారినట్టు అనిపిస్తోంది. వెలగా వారి ఆకాంక్షలను ఆచరణలోకి తేవటం ఒకటే ఆయనకు మనం ఇవ్వగలిగిన నివాళి.

– ఆంధ్రజ్యోతి దినపత్రిక... 31.12.2014



పుస్తకమంటే పులకించే పుస్తక ప్రియుడు

# డా॥ వెలగా వెంకటప్పయ్య గారు

డా॥ వెల్చాల కొండలరావు
పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమీ

పుస్తకమంటే పులకించే అపూర్వ పుస్తక ప్రియుడు డా॥ వెలగా వెంకటప్పయ్యగారు. చదవడంలోనే కాదు చదివించడంలో కూడా దిట్ట, దృఢ సంకల్పుడు. ఏ పని చేసినా మాట వరసకు చేసే మనిషి కాదు, గొప్ప సాధకుడు.

ఆయనను గ్రంథాలయాలకు పితామహుడు అనడం చిన్నమాట. ఆయన ఒక బ్రహ్మాండమైన గ్రంథాలయం.

పుస్తకాలయెడ భక్తి శ్రద్ధలు, అంత ఆసక్తి, అంత ఆసక్తి కలవాన్ని నేనెరుగను. ఆయనలో ఒక నిరంతర పుస్తక పాఠకుడున్నాడు, ఒక నిరంతర కార్యదీక్షాపరుడు, కార్యనిర్వాహకుడు. పైగా స్వతహాగానే అతడొక మంచి రచయిత, మంచి ఉపన్యాసకుడు, మంచి సాహసి, మంచి మిత్రుడు, నిరంతరం గ్రంథాల గురించి, గ్రంథాలయాల గురించి యేదో చేయాలని,



ఉద్యోగం చేస్తారు కొందరు
కొందరు దానిలో జీవిస్తారు
పదవీ విరమణ చేసినా
పెదవీ విరమణ చెయ్యరు కొందరు
నడక ఆపని గ్రంథాలయ గాంధీ
ఆయనే వెలగా వెంకటప్పయ్య

చిరునవ్వే అతని ఆభరణం
ఉపకారమే ఆచరణం
తెనాలి నుంచి యావద్దేశానికి
వ్యాపించిన అక్షరావరణం
ఆయనే వెలగా వెంకటప్పయ్య

ధనం తప్ప
మరో మూల్యం లేని కాలంలో
ప్రగతి మూల్యాల విధ్వంసానికి
పర్యాయమైన తరుణంలో
అతడొక ఒయాసిస్సు
దానిలో ప్రతిఫలించే ఉషస్సు
ఆయన జీవితమే మనకు ఆశీస్సు
ఆయనే వెలగా వెంకటప్పయ్య

(24-07-2014న గుంటూరులో
'వెలగా - అయ్యంకి' పురస్కారాన్ని
అందుకున్న సందర్భంగా)



# ఆయన ‘వెలగా’లి

**డా॥ ఎన్. గోపి**

‘వెల’గా కాకుండా
విలువలతో చూస్తే
ఆయన వెలగా వెంకటప్పయ్య
వెలను కాకుండా
వెలుగును మాత్రమే దర్శిస్తే
ఆయన వెలగా వెంకటప్పయ్య

చదివితే తెలివి మీరుతారనేది
పూర్వదలిజం
చదివించి జ్ఞానం ప్రసాదిస్తే
అది హ్యూమనిజం
మానవతను కిందికి తీసుకొచ్చిన
పుస్తక భగీరథుడు
ఆయనే వెలగా వెంకటప్పయ్య



యేదో సాధించాలని తహతహపడేవాడు, తెలంగాణా భాషలో చెప్పాలంటే తండ్లాడేవాడు. నేను ఈ మధ్య అతడు నిర్వహించిన సంజీవదేవ్ గారి శతజయంత్యుత్సవ సెమినార్ సందర్భంగా తెనాలి వెళ్లినపుడు స్వయానా చూచి ఆశ్చర్యపోయాను. అన్నేళ్లు మీద పడ్డవాడు కూడా అంత నిలువెత్తు మనిషి ఒక యోధునిలా అలా పనిచేయడం, చేయించడం చూచి. అంత క్రిక్కిరిసిన సెమినార్లో అంత నిండుగా మెండుగా రోజంతా నడపడం ఈ రోజుల్లో సాధ్యమయ్యే పనికాదు.

సమావేశాన్ని అంత హుందాగా నడపడం, అంతమంది సుప్రసిద్ధులను కూడగట్టడం ఎంతో శ్రమతో కూడిన పని కదామరి? అయినా ఎంతో బాగా నడిపాడాయన!

పుస్తకాలు చదవడం తగ్గుతున్నా, పుస్తక ప్రియులు తగ్గుతున్నా, గ్రంథాలయాలపై మోజు తగ్గి ఇంటర్‌నెట్‌పై మోజు పెరుగుతున్న ఈ రోజుల్లో డా॥ వెలగా వెంకటప్పయ్య గారి మృతి తీరని లోటు.

He is the chip of the old guard. A veteran in his chosen field. He is an irreplacable, inimitable work monded, devoted man.

My visit to tenali became so rewarding and rememberable because of him and Somiah gaaru as it once again made me pay my respects by visiting the spiritual abode of Sanjivadev.

అతనికి నా జోహార్లు, అతని కుటుంబీకులకు నా హృదయపూర్వక సానుభూతి.



# గ్రంథాలయోద్యమానికి వెన్నెముక

బి.ఎల్.నారాయణ

ఒక సాధారణ గ్రంథాలయ ఉద్యోగి జీతం కోసం ఉద్యోగం చేయడం కాకుండా విజ్ఞానానికి దోసిలి పట్టి, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటే కొన్ని తరాలను ప్రభావితం చేయవచ్చు అనేందుకు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య జీవితమే సాక్షి.

కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సభ్యుడయిన డాక్టర్ వెలగా వెంకటప్పయ్య ఒకప్పుడు సాధారణ గ్రంథాలయ ఉద్యోగి ..... చాలామందిలా జీతం కోసం ఉద్యోగం అనుకోలేదాయన.... అందుబాటులో ఉన్న విజ్ఞానానికి దోసిలి పట్టారు. జీవితాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకున్నారు. డాక్టరేటు పట్టా తీసుకున్నారు. కలం పట్టారు.... వందల పుస్తకాలు రాశారు... సంకలనం చేశారు. 60 వేల పేజీల పైచిలుకు పుస్తకాలకు సంపాదకత్వం వహించగలిగారు. ఎందరినో రచయితలుగా తీర్చిదిద్దారు. గ్రంథాలయాల స్థాపనకు దారిచూపారు. నమూనా పౌరగ్రంథాలయాల చట్టాన్ని రూపొందించారు. గ్రంథసూచీలు, అనుక్రమణికల తయారీలోనూ అందె వేసిన చేయిగా



మరిచిపోలేనిది. అలాగే చక్రపాణి శత జయంతి ఉత్సవాలను నా చేతుల మీదుగా నిర్వహించడం, వారి శత జయంతి సంచికను ప్రచురించడం మరచిపోలేని సంఘటనలు. గుంటూరులో లంకా సూర్యనారాయణ గారు సేకరించిన అపూర్వ, అసాధరణ వాఙ్మయ సంకలనం శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో భద్రపరచడం నాకు మాత్రమే దక్కిన అపూర్వ అవకాశం. ఆలపాటి కళావతి రవీంద్ర పీఠ సాయంతో తెనాలి శాఖ గ్రంథాలయాభివృద్ధికి చేయూతనివ్వగలిగాను. నా ఉద్యోగ కాలంలో ఎన్నో జిల్లా కేంద్ర, శాఖా గ్రంథాలయాల అభ్యున్నతికి కృషి చేశాను.

**సదస్సులు, సభల్లో పాల్గొనడం గురించి :**

ఢిల్లీలోని భారత గ్రంథాలయ సంఘం నిర్వహించిన సభలు, సదస్సుల్లో పాల్గొనే అవకాశం లభించింది. భారత గ్రంథాలయ సంఘం తరపున నేను రూపొందించిన మాదిరి పౌర గ్రంథాలయ చట్టంపై ప్రత్యేక సదస్సు జరిగింది. కొత్త ఢిల్లీలో ఐఎఫ్ఎల్ఏ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులోనూ పాల్గొన్నారు. ఢిల్లీలోని ఢిల్లీ గ్రంథాలయ సంఘంలో 2011, అగస్టు 12న డాక్టర్ రంగనాథన్ మెమోరియల్ ఉపన్యాసం ఇవ్వగల అదృష్టం కలగడం నేను మరిచిపోలేనిది.

1900–2011 మధ్య కాలంలోనే నేను పాల్గొన్న సభలు, సదస్సులు వందల సంఖ్యలో ఉంటాయి. మణిపూర్‌లో ఈశాన్య రాష్ట్రాల పౌర గ్రంథాలయ సంఘాల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనే భాగ్యం దక్కింది. ఊపిరి ఉన్నంత వరకు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయడం, అక్షరాస్యతను పెంచడం నా లక్ష్యాలు.

– విద్య ఉద్యోగ విజయాల పక్షపత్రిక

అక్టోబరు 16, 2011

## మీ జీవితంలో మరిచిపోలేని, తృప్తి కలిగించిన సంఘటనలు ఉన్నాయా ?

ఎనభై ఏళ్ళ జీవితం గ్రంథాలయ ఉద్యమానికే అంకితమైంది. పుస్తకమే సమస్తమైంది. అయితే తరచుగా నా వెన్నంటి ఉండే జ్ఞాపకాలు, అదృష్టాలు కొన్ని ఉన్నాయి. 1952 సమయంలో సాహితీవేత్త డాక్టర్ జి.వి. కృష్ణారావు గారితో కలిసి సాహితీ అధ్యయనం చేయగలగడం నా అదృష్టం. అగ్రశ్రేణి కవి అబ్బూరి రామకృష్ణారావు గారి వద్ద గ్రంథాలయ శాస్త్ర అధ్యయనం చేసే అవకాశం లభించడం కూడా మరిచిపోలేనిది. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య గారితో నాది రెండు దశాబ్దాల సన్నిహిత పరిచయం. ఆయన స్వయంగా నన్ను తన వారసుడిగా ప్రకటించడం నా పూర్వజన్మ సుకృతం. నా ఉద్యోగ జీవిత కాలంలో దాదాపు 60 మంది శాశ్వత సిబ్బందిని నియమించే అవకాశం లభించింది. విధులు, నిధులు లేని గ్రంథాలయ శాఖలో ఈ పని చేయడం సాహసమే. భారతగ్రంథాలయ నేత ప్రొఫెసర్ పిఎస్ కౌలా ధర్మనిధిని నాలుగు దశాబ్దాల పాటు నిర్వహించారు. ఈ సమయంలో జాతీయ స్థాయి నాయకులతో పరిచయ భాగ్యం కలిగింది. తెలుగు ముద్రణ విధాత విలియం కేరీ మ్యూజియాన్ని నా జీవిత కాలంలో పలుమార్లు దర్శించాను. ఇది కోల్‌కతాలోని శ్రీరాంపూర్‌లో ఉంది. దీన్ని సందర్శించిన ప్రతిసారి మధురానుభూతిని మూటగట్టుకున్నాను. 1982లో విజయవాడలో టాగూర్ పరిశోధన కేంద్రాన్ని స్థాపించాను. మాస్కోలోని లెనిన్ స్టేట్ లైబ్రరీ దర్శించే మహద్భాగ్యం నాకు లభించడం అదృష్టం. అలాగే అమెరికాలోని ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాలయం లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌ను సందర్శించాను. ఈ సందర్శనలు స్వదేశంలో గ్రంథాలయాల విధానంలో మార్పులు తేవడానికి ఎంతో దోహదపడ్డాయి. ఐతానగరంలో చక్రపాణి కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు జరిగిన కృషి నా జీవితంలో అత్యంత విలువైనది. జీవితంలో విలువలు పాటించి మంచి జీవన విధానానికి మార్గ దర్శకులుగా నిలిచిన శరణు రామస్వామి చౌదరి, అడుసుమల్లి శ్రీనివాసరావు, వేగుంట కనక రామబ్రహ్మం గార్ల సాహచర్యం ఎన్నటికీ



వయోజనవిద్య, బాలసాహిత్యంలో విశేష కృషి చేశారు. అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి గ్రంథాలయోద్యమకారుల వారసుడయ్యారు. పుస్తకానికి పెద్ద దిక్కు అనిపించుకున్నారు.... నడిచే గ్రంథాలయం అన్నారు మరికొందరు. ఎన్నో గౌరవాలందుకున్నారు. గ్రంథాలయ ఉద్యోగంతో ఎదిగి, గ్రంథాయోద్యమానికి వెన్నెముకగా నిలవడం వెనుక వెలగా అకుంఠితదీక్ష, అపారమైన శ్రమ ఉన్నాయి.

గుంటూరు జిల్లా తెనాలి అయితానగర్‌లోని సామాన్య రైతు కుటుంబంలో 1932లో జన్మించిన వెంకటప్పయ్య జీవితం, శాఖా గ్రంథాలయంలో చిరుద్యోగంతో, పుస్తకాలతో ముడిపడింది. కాలేజి విద్యాభ్యాసంలో ఉండగానే 1956లో వచ్చిన ఉద్యోగంతో సంతృప్తిపడుతూ గ్రంథాలయ విజ్ఞానం, బాలసాహిత్యం, వయోజనవిద్య అధ్యయనం చేశారు. ఉన్నత చదువులు చదివారు. పిహెచ్.డి. కూడా పూర్తిచేశారు. 'తెలుగులో బాలసాహిత్య వికాసం – ఆంధ్రప్రదేశ్‌లో బాలల గ్రంథాలయాల ప్రగతి'పై ఆయన రాసిన పరిశోధన వ్యాసం, ఆ ఏడాది అత్యుత్తమంగా ఎంపికై బంగారుపతకం అందుకుంది.

బదిలీలు అయినపుడల్లా అక్కడి రచయితలు, సాహితీవేత్తలు, ప్రముఖులతో పరిచయం, పుస్తకాల అధ్యయనం, ఆయన్ను రచనా వ్యాసంగంవైపు మళ్లించింది. ముందుగా గ్రంథాలయ విభాగంపై దృష్టి పెట్టారు. అందులో ఆయన స్పృశించని శాఖ లేదంటే అతిశయోక్తి కాదు. గ్రంథాలయ వర్గీకరణ, గ్రంథాలయ సూచీకరణ ప్రయోగ దీపికలు ఎంతో ప్రయోజనకారిగా గర్తింపు పొందాయి. తెలుగు పుస్తకాల అమరిక, నిర్వహణలో ఎదురవుతున్న చిక్కులను తొలగించడానికి విదేశాల్లోని గ్రంథాలయ, సమాచార శాస్త్రవేత్తల సూచనలను పరిశీలించి మన పరిస్థితులకు అనుగుణంగా, ' వర్గీకరణ నియమాలు' , ' గ్రంథ కర్త గుర్తులు', 'విషయ శీర్షికలు' తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పౌర గ్రంథాలయశాఖ తెలుగు పుస్తకాల వర్గీకరణకు డ్యూయీ దశాంశ వర్గీకరణ విధానాన్ని సవరించి నూతన జాబితాల తయారీలో ప్రముఖ పాత్ర పోషించారు.

సోవియట్ రష్యా ప్రభుత్వ ఆహ్వానంపై మాస్కో పర్యటనకు వెళ్లివచ్చాక 'లెనిన్ గ్రంథాలయ విధానం' 'లైబ్రరీ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ ఇన్ఫర్మేషన్ ఇన్ ది యుఎస్ఎస్ఆర్' గ్రంథాన్ని వెలువరించి ఆ వ్యవస్థను తెలుగువారికి పరిచయం చేశారు. వెలగా రచించిన ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ సూచిక, శాస్త్రీయ వాఙ్మయ సూచిక, గ్రంథసూచికలు వివిధ రంగాలపై ఆయనకు గల విషయ పరిజ్ఞానానికి అద్దం పడతాయి. కాకతీయ యూనివర్సిటీకి సర్టిఫికెట్ కోర్సుకు ఆరు పుస్తకాలు. డిగ్రీకి 12 పుస్తకాలు రాశారు. పౌర గ్రంథాలయ చట్టాల పత్రాలను తెప్పించి 'ఇండియన్ లైబ్రరీ లెజిస్లేషన్' అనే గ్రంథాన్ని రెండు సంపుటాల్లో వెలువరించారు.

ఉద్యోగ విరమణ అనంతరం రచనా వ్యాసంగంలో మరింత మునిగిపోయారు. ప్రముఖుల చరిత్రలు, నిఘంటువులు, తెలుగు ప్రముఖులు, బాలసాహిత్యంలో అనేక పుస్తకాలను తీసుకొచ్చారు. వీరి సంపాదకత్వంలో ఇప్పటికి 60 వేల పైచిలుకు పేజీల పుస్తకాలను రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, తెలుగు యూనివర్సిటీల అవార్డులు, బాలల అకాడమీచే 'బాలబంధు', అయ్యంకి అవార్డు వంటివి ఎన్నో ఆయన్ను వరించాయి.

ధర్మవరంలోని కళాజ్యోతి సంస్థ వెలగాపై గౌరవంతో పౌర గ్రంథాలయ సేవలోని ఉత్తమ గ్రంథపాలకులకు 1990 నుంచి ఆయన పేరుతో పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు. గుంటూరులోని ఒక వీధికి వెలగా పేరిట నామకరణం చేశారు. వెలగా జన్మదినం సందర్భంగా గత జూన్‌లో విజయనగరం జిల్లా తోటపల్లి, పార్వతీపురంలో 50 గ్రామీణ గ్రంథాలయాలను ఆయనచే ప్రారంభింపజేశారు. ఆయన నిర్వహించిన పదవులకు లెక్కలేదు. బి.పి, షుగర్ వంటి రుగ్మతలేవీ లేకుండా, కళ్లజోడుతోనూ పనిలేకుండా గడుపుతూ కొత్తగా వేసిన పుస్తకావిష్కరణకు ప్రముఖులను ఆహ్వానించి ఇంటికి వెళ్ళిన కాసేపటికే గుండె పోటు రావటం, మరికొన్ని గంటల్లోనే ఆయన మృత్యువాత పడటం పుస్తకప్రియులకే కాదు, ఆయన పరిచయస్తులకు తీవ్ర విచారకరం.

–'సాక్షి' దినపత్రిక 30.12.2014



**బాల సాహిత్యం తగ్గిపోతోందా ?**

బాల సాహిత్యానికి నేటికీ ఆదరణ ఉంది. అయితే తగినన్ని మేలి రచనలు రాని మాట మాత్రం వాస్తవం. ఇందుకు ప్రధాన కారణం రంగు రంగుల బొమ్మలు, కథలను అందంగా ప్రచురించడం బాగా వ్యయ ప్రయాసలతో కూడుకున్న పనిగా మారిపోయింది. మార్కెటింగ్‌లో అందరూ కృతకృత్యులు కాలేరు. గుత్తాధిపత్యం రాజ్యమేలుతోంది. ఇది బాల సాహిత్యానికి ప్రతిబంధకంగా మారుతోంది. అలాగే బాగా రాసే వారి సంఖ్య తగ్గిపోతోంది. కొత్తగా రాసే వారిని ప్రోత్సహించేందుకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. పలు భాషలలో ఒకేసారి ముద్రించి ఖర్చులు తగ్గించే యంత్రాంగం మనకు అందుబాటులో లేదు. ఈ పరిస్థితుల్ని సరిదిద్దితే బాల సాహిత్యం మళ్లీ మునుపటి వైభవాన్ని సంతరించుకుంటుంది.

**రాష్ట్రంలో కొత్తగా అక్షరాస్యులైన వారికి పౌర గ్రంథాలయాలు ఏమైనా ఉపయోగపడుతున్నాయా ?**

ఎప్పుడో చేసిన తప్పు.. నేటికీ సరిదిద్దడం లేదు. ఇప్పటికే వ్యవస్థాపరంగా ఒక పొరపాటు జరిగింది. రాష్ట్రంలో పౌర గ్రంథాలయ శాఖ, వయోజన విద్యాశాఖ వేర్వేరుగా ఏర్పడ్డాయి. రెండు శాఖల మధ్య సమన్వయం, సహకారం కొరవడ్డాయి. అందువల్ల కొత్తగా అక్షరాస్యులైన వారు కొద్ది కాలంలోనే తాము నేర్చుకున్నది మరచిపోతున్నారు. ఇప్పటికైనా కొత్తగా అక్షరాస్యులైన వయోజనులను సమీప గ్రంథాలయాలకు వచ్చేలా చూసి, అక్కడ వారు చదువుకునేందుకు అవసరమైన వసతి, పుస్తకాలు, చార్టులు ఇతర సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వం వయోజన విద్యపై పెట్టే ఖర్చు సద్వినియోగం అవుతుంది. లేకుంటే లక్ష్యం నీరుగారిపోక తప్పదు. ఈ అవ్యవస్థను చక్కదిద్దితే తప్ప అక్షరాస్యత శాతం పెరగదు. గ్రంథాలయాల ఏర్పాటు లక్ష్యం నెరవేరదు.



డాక్టర్ వెలగా వెంకటప్పయ్య గారు సమాచార సర్వస్వం. 'విద్య'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలకు తన నిశ్చితాభిప్రాయాలను ఇలా వ్యక్తం చేశారు.

**పౌర గ్రంథాలయాల నిర్వహణలో నాటికి నేటికి వచ్చిన ప్రధానమైన తేడా ఏమిటి ?**

ప్రస్తుతం పౌర గ్రంథాలయ శాఖలో మార్గదర్శకులు కాగలవారు, పర్యవేక్షించగలవారు, మంచి మార్పులకు శ్రీకారం చుట్టే ఆసక్తి ఉన్నవారు కరువయ్యారు. 1950 నుంచి మనకు గ్రంథాలయ చట్టం అమలవుతోంది. ఈ రంగంలో గణనీయమైన సేవ చేసిన వారికి సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించాలని, అప్పుడే గ్రంథాలయ రంగం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని చట్టం చెబుతోంది. కానీ పాలకులు ఏం చేస్తున్నారు ? ఈ రంగం పై ఏమాత్రం ఆసక్తి, అభిరుచిలేని వారిని గ్రంథపాలకులుగా నియమిస్తోంది. కేంద్రీకరణే నేడు అన్ని అనర్థాలకు కారణమైంది. స్థానిక సంస్థలు గ్రంథాలయ సెస్సును వసూలు చేసి దానిని గ్రంథాలయాల అభివృద్ధికి వెచ్చించక వేరే వాటికి ఆ నిధులను మళ్లిస్తున్నాయి. దీంతో గ్రంథాలయాల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోంది.

**ప్రింట్ మీడియా ప్రాధాన్యం తగ్గిందంటారా ?**

మంచి పుస్తకం దొరికితే దాన్ని వదలకుండా చదివే వారు ఇప్పటికీ ఉన్నారు. మంచి గ్రంథాలు వెలువడితే చదువరులు వాటికి ఎన్నటికీ ప్రాధాన్యమిస్తారు. పాఠకుల సంఖ్య పెరుగుతుంది. ముద్రణ మీడియా శాశ్వతం. దీనికి అనుబంధంగానే ఎలక్ట్రానిక్ మీడియా పుట్టుకొచ్చింది తప్ప ప్రింట్ మీడియాను ఆది మింగేయగల స్థాయిలేదు. మనదేశంతో సహా ఏ దేశంలోనూ ముద్రణ గ్రంథాల సంఖ్య, చదువరుల సంఖ్య తగ్గలేదు.



## గ్రంథాలయ సాహితీమూర్తి
# వెలగా వెంకటప్పయ్య

సన్నిధానం నరసింహశర్మ

వెలగా వెంకటప్పయ్య పేరు వినగానే గ్రంథాలయ రంగం ఠకీమని గుర్తుకు రావడమే ఆ రంగంతో ఆ వ్యక్తి శక్తి ఎంతగా మమేకమయిందో తెలుస్తుంది. అందుకు ఎన్ని నాళ్లు ఎన్ని ఏళ్లు సేవచేస్తే దక్కుతుంది ఆ యశస్సు. అయ్యంకి 'వెలగా నా వారసుడు' అని ప్రకటించారు. 'విజ్ఞాన వికాస' విధానంలో వెలగా సిద్ధ'హస్తు'డని వావిలాల శ్లాఘించారు. 'విజ్ఞానం, కృషి ఈ రెండింటి దృష్ట్యా వెలగా స్థానం అగ్రశ్రేణిలో ఉన్నదనే దేవులపల్లి రామానుజరావు ప్రశంసలో ఆలోచనాత్మక విశ్లేషణ ఇమిడివుంది. కొందరు ఉద్యమపు పెద్దలు, కొందరు శాస్త్రీయ రంగపు పెద్దలూ ఉన్న కాలంలో గ్రంథాలయ ఉద్యమానికి ఆధునిక గ్రంథాలయ శాస్త్ర విజ్ఞానానికి వారధిగా నిలవడం వెలగా ప్రత్యేకత. తెలుగు, సాహిత్య శాఖల్లో గ్రంథాలయ సాహిత్య శాఖ కూడా సరస్వతీ నదిగా సాక్షాత్కరిస్తుంది. ఎప్పుడో కాశీనాథుని నాగేశ్వరరావు ఆంధ్ర వాఙ్మయ సూచిక ఇప్పటికీ సాహితీ పరిశోధకులకు మార్గదర్శిగా ఉంటున్నట్లే వెలగా వారి గ్రంథసూచీలు గ్రంథాలయ సాహితీ పరిశోధకులకు నూతనశాస్త్రీయ పద్ధతుల్లో మార్గదర్శకా లవుతాయి.

1956లో గుంటూరు జిల్లా రేపల్లె శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకునిగా చేరిక నుండి తీరిక లేకుండా ఒకప్రక్క సాంకేతిక సంబంధ గ్రంథాలు రాస్తూ, మరోపక్క తెలుగు సాహితి వెలగాలని తమవంతు సేవలు ఆయన అందిస్తూనే ఉన్నారు. అవి ఆయన దినచర్యా విశేషాలయ్యాయి. చిన్నస్థాయి నుండి పెద్దస్థాయి వరకు గ్రంథాలయ పాఠ్యగ్రంథాల రచయితగా ఆయన వన్నెకెక్కారు. ఆంగ్లంలో కూడా గ్రంథ రచన చేయడంతో దేశీయంగానూ పేరుపొందారు. కడపలో సి.పి.బ్రౌను గ్రంథాలయానికి నిర్మాణం పథక రూపకల్పన వెలగా వారే చేశారని జానుమద్ది వారే ప్రకటించారు. లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వాషింగ్టన్, భారత ప్రభుత్వాలు కలిసి చేబట్టిన భారతీయ ప్రచురణల మైక్రోఫిల్ముల పథకానికి వెలగా సహకారమందించారు.

నార్ల వెంకటేశ్వరరావు శతజయంతి స్మరణిక సంపాదకునిగా ఆయన 'సాహిత్య రంగంలో నార్ల' అనే ప్రకరణాన్ని ప్రయోజనవంతంగా తీర్చారు. భావ విప్లవకారుడు నార్ల వంటి విశేష వ్యాసాలను ఆయన సాహితీ లోకాని కందించారు. సాహితీ పరిశోధకులకు ఆయన గాంధీ వాఙ్మయ సూచి, రవీంద్ర వాఙ్మయ సూచి వంటివి వినియోగార్హతను తెలిపాయి. దర్శకుడు, స్క్రీన్‌ప్లే రచయిత చక్రపాణిపై ఆయన సంపాదకుడుగా వచ్చిన చక్రపాణీయం పసగల వైవిధ్యభరిత 'చక్రపాణి' రుచుల్ని ఎన్నో అందించింది. చక్రపాణి అనువాద కథా రచనలు సినిమా సాహిత్య రచనా నైపుణ్యాలపై ఆ గ్రంథం ఉత్తమోత్తమ గ్రంథం అని అందలి వింగడింపులు హేమాహేమీల రచనల సేకరణలే చెబుతాయి. చక్రపాణిపై వెలగా వారు రాసిన గ్రంథాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురించి, రచయిత ప్రతిభని తెలిపింది. మహీధర జగన్మోహనరావుతో కలిసి వెంకటప్పయ్య తయారుచేసిన ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ సూచిక శ్రమైక సాధ్యఫలం 'తెలుగు చదువు చాలా తేలిక' అనే వెలగా వయోజన విద్యాపుస్తకం ప్రయోజనదాయకమై పలు పునర్ముద్రణలు చూసింది. మూడు వేల పైచిలుకు పొడుపు కథల్ని సేకరించి, వింగడించి శాస్త్రీయ దృష్టితో మనకందించిన సాహిత్య సేవకుడు వెలగా. రాయలసీమ పొడుపు కథల్ని  ప్రత్యేకంగా ఆయన సేకరించారు. తెలుగు బాల సాహితీ వికాసం ఆయన నుండి వచ్చిన మంచి సిద్ధాంత గ్రంథం. పెద్దగా లోతులు లేకపోయినా ఆయన 'తెలుగు ముద్రణ వికాసం' గ్రంథం సేకరణాధిషణత్వం కలిగి వెలిగింది. సి.పి.బ్రౌను నిఘంటువుల్ని పునర్ముద్రింపజేయడంలో శంకరనారాయణ తెలుగు–ఇంగ్లిష్–



సిద్ధంగా ఉన్న దాదాపు మూడు వేల పొడుపు కథలను సేకరించి వాటిని ప్రచురించారు. గ్రామాలతో పిల్లలు పాడుకునే గేయాలు, వాటి సంప్రదాయ గేయాలను 600 వరకు సేకరించి ప్రచురించారు. తెలుగులో రాయలసీమ పలుకు బడుల ప్రత్యేకతే వేరు. అవి చాలా అర్థపూరితమైనవి. అటువంటి వాటిని వెయ్యి వరకు సేకరించి 'సరస్వతీపుత్ర' పుట్టపర్తి నారాయణాచార్యులచే వివరణ రాయించారు. అన్నిటినీ కలిపి 'రాయలసీమ పలుకుబడులు' పేరుతో వెలువరించారు. రాయలసీమకు చెందిన వెయ్యికి పైగా పొడుపు కథలను సేకరించి ప్రచురించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జానపద సాహిత్యంపై సదస్సు నిర్వహించిన సమయంలో రాయలసీమ జానపద సాహిత్యంపై సిద్ధాంతపత్రాన్ని సమర్పించారు.

ఇక పుస్తకాల సేకరణ, వితరణ అనేది డాక్టర్ వెలగా వెంకటప్పయ్య గారికి నిరంతర వ్యాపకం. డాక్టర్ డిఎస్ రావు, ద్వివేదుల విశాలాక్షి, ఆర్ఎస్ సుదర్శనం, వసుంధరా దేవి, కొల్లి శారద, ఆవుల మంజులత, ఆలపాటి బాపన్న రవీంద్రనాథ్ గారి జ్ఞాపకార్థం ఇచ్చిన లక్షల విలువైన వేలాది గ్రంథాలను రాష్ట్రంలోను పలు గ్రంథాలయాలకు ఉచితంగా అందచేశారు. ముఖ్యంగా ఆలపాటి బాపన్న గారు ఉచితంగా అందించే పోటీ పరీక్షల గ్రంథాలు వెలగా వారి ద్వారా ఆయా గ్రంథాలయాలకు అందచేస్తున్నారు. ఇవికాక తాను స్వయంగా కొన్నవీ, కాంప్లిమెంటరీగా వచ్చేవి కనీసం సంవత్సరానికి మూడు వందల వరకు ఉ ంటాయి. ఇలా తను జీవితకాలంలో సేకరించిన అరుదైన గ్రంథాలు, పత్రికల సంపుటాలను గుంటూరులో నిర్వహించే అన్నమయ్య గ్రంథాలయానికి అందచేస్తుంటారు. అంతేకాక ఈ గ్రంథాలయ నిర్వహణకు నాలుగు రాకులు, లక్షల రూపాయల నగదును విరాళంగా అందచేశారు. వెంకటప్పయ్య గారు వాఙ్మయ రంగంలోనూ నిష్ణాతులే. 200 ఏళ్ల గ్రంథాలకు సంబంధించి పలు వాఙ్మయ సూచీలను తయారు చేశారు.

– విద్య ఉద్యోగ విజయాల పక్షపత్రిక

అక్టోబరు 16, 2011

ఈ నిధులతో బాల సాహిత్య వేత్తను సన్మానిస్తారు. గుంటూరులో అయ్యంకి, వెలగా పురస్కార ధర్మనిధి.. ఏటా ఉత్తమ సమాజ సేవకుడిని, గ్రంథాలయ సేవానిరతుడిని ఎంపిక చేసి సన్మానించేందుకు రూ. 4 లక్షలతో ఈ నిధిని ఏర్పాటు చేశారు. తెనాలి శాఖా గ్రంథాలయంలో ఏటా కొండూరి వీరరాఘవాచార్యుల ధర్మనిధితో శిల్పిని సన్మానిస్తారు. 2009లో ప్రొఫెసర్ కౌలా గ్రంథాలయ సమాచార విజ్ఞాన నిధి ఏర్పాటు. ఈ నిధి మూల ధనం రూ. 5 లక్షలు. ఏటా ప్రముఖ సాహితీ వేత్తల ఉపన్యాసాలు ఇచ్చేందుకు ఈ మొత్తాని వెచ్చిస్తారు.

## నిరాడంబరతకు మారుపేరు

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య తన జీవిత కాలంలో సంపాదించుకున్న ఆస్తి తరగని విజ్ఞానం మాత్రమే. ఆయన ఇప్పటికీ సగటు మనిషిలాగానే జీవితాన్ని కొనిసాగిస్తున్నారు. ఆర్థిక స్థితి మెరుగుపడినా జీవన విధానంలో ఏమాత్రం మార్పు లేదు. ఎనిమిది పదులు వయసులో ఇప్పటికీ ఎక్కడికి వెళ్ళాలన్నా ఎక్కువగా కాలినడకే ఆయనకు ప్రయాణ సాధనం. ఆయనకు నలుగురు మగపిల్లలు. అందరూ ఉన్నత చదువులు చదివి జీవితాల్లో స్థిరపడ్డారు. ఎవరూ కట్నాలు తీసుకోకపోవడం మరో విశేషం. లాంఛనాల మాటే లేదు. అతిసాధారణ కార్డులపై వివాహ ఆహ్వాన పత్రాలు ముద్రించారు. దానిపై తన కుమారుల ఉద్యోగ హోదాలను ప్రస్తావించకపోవడం ఇంకో విశేషం. వివాహం కుటుంబానికి సంబంధించిన పూర్తి వ్యక్తిగత వ్యవహారమని డాక్టర్ వెంకటప్పయ్య గారి నిశ్చితాభిప్రాయం.

## పుస్తకమే శ్వాస... ధ్యాస

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య గారి జీవితం తెరచిన పుస్తకం. దాని నిండా గ్రంథాలయాల అభ్యున్నతి, సేవానిరతికి పాటు పడిన వైనాలే అనుభవాల దొంతరలు. జానపద సాహితీ రంగంలోనూ ఆయన విశేషకృషి చేశారు. 1978 సమయంలో ఆయన కడపలో ఉద్యోగం చేసినపుడు జానపద సాహిత్య సేకరణపై దృష్టి సారించారు. జనం నోళ్లలో మాత్రమే మిగిలిన, కనుమరుగై పోవడానికి



తెలుగు నిఘంటువులను పునర్ముద్రింపజేయడంలో ఆయన పరిశ్రమ ప్రశంసనీయం. ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆయన తెలుగు నిఘంటు వికాసం గ్రంథాన్ని రాసి నిఘంటు పరిణామాల్ని అక్షరబద్ధం చేశారు. తెనాలి చరిత్ర-సంస్కృతి వంటి ఎన్నో గ్రంథాలకు ఆయన సంపాదకుడయ్యారు. విశిష్ట గ్రంథ సంపాదకులలో ఆయన ఒకరుగా నిలద్రొక్కుకున్నారు.

పొడుపు కథలకు ఆయన పర్యాయపదాలిస్తూ అడ్డుకతలు, ఒడ్డుకతలు, కథ కట్టు పద్యాలు, చిక్కుముళ్ళు, చిట్కాలు, చిటుకులు, మారుకతలు, యక్షప్రశ్నలు, విడుపు కథలు అని ఇస్తూ శాత్రాలు (శాస్త్రాలు), సమచ్చులు (సమస్యలు) అని ఇవ్వడంలో ప్రజావ్యవహారాన్ని కాదనక పోవడంలో కొంచెం ముందుకు వచ్చారనే అనిపిస్తుంది. బాల గేయాలు ఇవ్వడంలోనూ, క్రైస్తవ బాల గేయాలు ప్రత్యేకంగా ఇవ్వడంలో ఆయన విశాల దృష్టి తెలుస్తోంది. విజయవాడ నవరత్న బుక్‌హౌస్ వారిచే ఆయన పాతబంగారం పేర ధారావాహిక ఉద్గ్రంథ ప్రచురణలు జాతి మరువలేనివి వేయించారనిపిస్తుంది.

పాత బంగారం/ తెలుగు శతక మంజరి ఉద్గ్రంథం. ఇందులో మూడు వేల పద్యాలుంటాయి. వేమన భాస్కరాది శతకాలతోపాటు గుమ్మా సాంబశివరావు రాసిన సెల్‌ఫోన్ శతకంలో కొన్ని పద్యాల్ని ప్రచురించడం ఆయన ఆధునిక కాలజ్ఞాన ఉదాహరణం. 'శిశువు ఏడ్చుచుండ చెంత జేరిన తల్లి/ జోలపాట లేక లీలగాను/ సెల్లుఫోను తెచ్చి చెవిలోన మోగించే/ సెల్లుఫోను మహిమ చెప్పతరమె - వంటివి అందులో వున్నాయి. పాతబంగారం-2గా పొడుపు కథల పెద్ద పుస్తకం తయారుచేశారు. పొడుపు కథల తాత్విక భూమికలందులో ఇచ్చారు. పాతబంగారం-3గా తెలుగు సామెతల పెద్ద పుస్తకం ప్రకటింపజేశారు.

తమకు ముందు వచ్చిన పరిశోధనా గ్రంథాల్ని సంపూర్ణంగా ఉపయోగించుకుంటూ స్వీయసేకరణల్నీ, శాస్త్రీయ సమాచారాన్ని చేర్చి ప్రజలకందించాలనే ఆయన నిత్య తపన ప్రతి సాహితీ గ్రంథంలో కనబడుతుంది. వంద పరిశోధనలకు ఇందలి సమాచారం, విజ్ఞానం అంటూ స్వాగతిస్తాయి ఆయన గ్రంథాలు. తెనాలి, ఐతానగరంలో గ్రంథాల మధ్యలో వెలిగే వెలగా ఇప్పుడు మన మధ్యలో లేరు. కాలధర్మమైన ఆయన భౌతికకాయానికి వీడ్కోలు పలికామే కాని, ఆయన గ్రంథాలకి గ్రంథాలయాలు స్వాగతాలాపనలు చేస్తూనే ఉన్నాయి.

- ఆంధ్రభూమి దినపత్రిక, 5.1.2015



# గ్రంథాలయ గాంధీ

తుర్లపాటి కుటుంబరావు

విజ్ఞాన భాండాగారాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారం కనుగొన్న ప్రజ్ఞాశాలి.

ఆయన కృషి రూపెత్తిన రుషి, నవ్వుతున్న తెలుగక్షరం, హితభాషి, మితభాషి, నడిచే విజ్ఞాన సర్వస్వం, సమాచార నిధి..డిసెంబరు 29న తెనాలిలో దివంగతులైన 'గ్రంథాలయ గాంధీ' వెలగా వెంకటప్పయ్యను గురించి ఇలాంటి విశేషణాలు ఎన్ని ఉపయోగించినా, ఇంకా ఎన్నో మిగిలి ఉంటాయి!

అఖిల భారత గ్రంథాలయ సంఘం, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాల వ్యవస్థాపకులు, భారతదేశ గ్రంథాలయోద్యమ పితామహులు 'పద్మశ్రీ' అయ్యంకి వెంకటరమణయ్య మాటలలో చెప్పాలంటే, వెలగా గ్రంథాలయ శాస్త్ర నిష్ణాతుడు. అంతేకాదు, ఆయన తన వారసుడని కూడా అయ్యంకి వారు పేర్కొన్నారు. వెలగా వ్యక్తిత్వానికి 'వెల' కట్టాలంటే అయ్యంకి 'వీలునామా'కు మించి ఏముంటుంది?



గ్రామంలో పుట్టిన కారణమో మరొకటో కానీ.. చిన్నప్పటి నుంచే చందమామ కథల పుస్తకం చదివిన అలవాటు వల్ల బాల్యం నుంచే బాల సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడే 1949లో బంగారు బొమ్మల కథల పుస్తకాన్ని వెలువరించారు. తరువాత కాలంలో ఆ రంగంలో ఎనలేని కృషిసల్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన కృషిని గర్తించి 'బాలబంధు' అవార్డుతో సత్కరించింది. తెలుగులో బాల సాహిత్యం ఆంధ్రప్రదేశ్ బాలల గ్రంథాలయ ప్రగతి అనే అంశంపై ఆయన చేసిన పరిశోధన చేసి ఆంధ్రయూనివర్సిటీ నుంచి పిహెచ్.డి. డిగ్రీ పొందారు. ఇదే థీసీస్‌కు ఉత్తమ సిద్ధాంత వ్యాసంగా త్రిపురనేని గోపీచంద్ స్వర్ణపతకం లభించింది. తెలుగు వారి మెగా పెద్ద బాలశిక్షను 1200 పుటలతో పెద్ద సైజులో ప్రచురించారు. బాలల సాహితీరంగంలో ఆయన చేసిన కృషికి మెచ్చి వరించిన పురస్కారాలెన్నో! ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ (న్యూఢిల్లీ) నుంచి నీతా పురస్కారం ఆయన అందుకున్న పురస్కారాల్లో ప్రధానమైనది. ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ కార్యవర్గంలో సభ్యత్వం కలిగిన ఆయన పలుచోట్ల పిల్లల కోసం శిక్షణ శిబిరాలను నిర్వహించారు.

## ప్రజ్ఞాశాలి... ధర్మనిధి

ధర్మ సేవాపరాయణుల జీవితం ఏ ఒక్క రంగానికో, అంశానికో పరిమితం కాదు. వారిలోని విశాలదృష్టి సమాజంలోని అన్ని రంగాలను స్పృశిస్తుంది. గ్రంథాలయ రంగంలో విశేష కృషి చేసిన ఆయన ఇటు సేవా రంగంలోనూ చెరగని ముద్ర వేశారు. తనను అభిమానించే వారి సహకారంతో గ్రంథాలయ, సాహిత్య రంగాలలో ప్రముఖుల చేయూతతో కొన్ని ధర్మసంస్థలను ఏర్పాటు చేశారు. ఆ విధంగా వారిని వెలగా చిరస్మరణీయులుగా మార్చారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో అయ్యంకి, గాడిచర్ల, పర్వతనేని పేరిట ధర్మ నిధులు ఏర్పాటు చేశారు. తెనాలి గ్రంథాలయంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, కొత్త గ్రంథాల కొనుగోలుకు ఆలపాటి కళాపీఠానికి రూపురేఖలనిచ్చారు. రేపల్లె శాఖా గ్రంథాలయంలో పరుచూరి రామకృష్ణ ట్రస్టును ఏర్పాటు చేశారు. చిలుమూరులో చక్రపాణి ధర్మనిధికి ప్రాణం పోశారు. ఏటా

అధ్యయనం చేసి భారత డిజిటల్ లైబ్రరీపై సాధికార సమాచారం సేకరించి అందచేశారు. వాషింగ్టన్‌లోని లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, భారతప్రభుత్వం సంయుక్తంగా మూడు వేల గ్రంథాలను మైక్రోఫిల్ము చేసేందుకు వెంకటప్పయ్య సహకారం అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ వారి పత్రికల డిజిటలైజేషన్ ప్రాజక్టులో ఈయన నామినేటెడ్ సభ్యులుగా ఉన్నారు. 150 ఏళ్ళ పత్రికలకు దాదాపు 400 సీడీల తయారీకి చేయూతనిచ్చారు.

## పెద్దల విద్యపై ప్రత్యేక శ్రద్ధ

పౌరగ్రంథాలయ రంగానికి, వయోజన విద్యా ప్రచారానికి మధ్య విడదీయలేని సంబంధం ఉంది. దరుదృష్టం ఏమిటంటే రెండింటి మధ్య సహకారం, సమన్వయం లేకపోవడం, అయితే రెండింటి మధ్య సారూప్యాన్ని గుర్తించిన వెంకటప్పయ్య పౌర గ్రంథాలయ రంగంలో నిరంతర సేవలందిస్తూనే వయోజన విద్య కోసం కూడా విశేష కృషి చేశారు. వయోజనులు తెలుగు భాషను తేలిగ్గా నేర్చుకోవడంలో కొత్తగా అక్షరాస్యులైన వారి కోసం దాదాపు 30 గ్రంథాలను రచించారు. ఈ కృషికి గుర్తింపుగానే నాలుగు సార్లు జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ అవార్డులు వరించాయి. వయోజన విద్యా రంగంలో చేసిన సేవలకుగాను ఒకసారి స్వయంగా రాష్ట్రపతి నుంచి ఆహ్వానం అందుకున్నారు. కొత్తగా అక్షరాస్యులైన వారి కోసం దాదాపు 30 గ్రంథాలను రచించిన ఆయన మరో 120 గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. భారత వయోజన విద్యా సంఘంలో జీవితకాల సభ్యునిగా ఉన్న ఆయన రచించిన 'తెలుగు చదువు చాలా తేలిక', 'తెలుగు రాత చాలా తేలిక' పుస్తకాలు విశేష ప్రాచుర్యం పొందాయి.

## బాలబంధు... డాక్టర్ వెలగా

బాల సాహిత్యం పై ఎంతో మక్కువ కలిగిన డాక్టర్ వెంకటప్పయ్య వారి కోసం దాదాపు 60 పుస్తకాలు రాశారు. మరో 140 పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. అలాగే 6–9 ఏళ్ల పిల్లల కోసం 350 మల్టికలర్ ఫ్లాష్ కార్డులను తయారు చేశారు. ఇంకా పిల్లల కోసం 3 వేల పొడుపు కథలు, 600 జానపద గేయాలు సేకరించారు. సుప్రసిద్ధ బాల సాహితీవేత్త చక్రపాణి గారు జన్మించిన





'మీ జీవితం, మీ కృషి గ్రంథాలయోద్యమానికి అంకితమైనాయి. మీ ఊపిరి, ప్రాణం, ఆహారం – అన్నీ గ్రంథాలుగానే, గ్రంథాలయాలు గానే మీరు జీవిస్తున్నా'రని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన ఆవుల సాంబశివరావు ఒకసారి వెలగాను అభినందించారు. వెలగాపై అంతకుమించిన 'తీర్పు' మరేముంటుంది?

వెంకటప్పయ్య మొదట చదివింది ఎస్.ఎస్.ఎల్.సి. వరకే! తర్వాత గుంటూరు జిల్లా రేపల్లె శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా చేరారు. లైబ్రేరియన్లు ఎందరు లేరు? ఎస్.ఎస్.ఎల్.సి వరకే చదివిన దానితో చదువుకు స్వస్తిచెప్పిన వారెందరు లేరు? వెంకటప్పయ్య ఎస్.ఎస్.ఎల్.సితో సంతృప్తిపడలేదు. ప్రైవేటుగా బి.ఏ. ఎం.ఏ. డిగ్రీలు చదవడమే కాదు – 'తెలుగు సాహిత్య వికాసం – ఆంధ్రప్రదేశ్ బాలల గ్రంథాలయాల ప్రగతి' అన్న విషయంపై ఆయన పరిశోధనా వ్యాసం రాసి, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్.డి. మాత్రమే కాక, స్వర్ణపతకాన్ని కూడా పొందడం విశేషం!

అక్కడనుంచి ఆయన గ్రంథాలయాలకు సంబంధించిన అన్ని శాఖలను, కోణాలను, లోలోతులను పరిశీలించారు, పరిశోధించారు. ఆయన ముఖ్యంగా గ్రంథాలయ విజ్ఞానం, బాలసాహిత్యం, వయోజనవిద్యా విభాగాలను తెరిచారు, తరించారు.

ముందుగా గ్రంథాలయ విభాగంతో ఏమి చేయాలో నిర్ణయించుకున్నారు. గ్రంథాలయాల వర్గీకరణ, వాటి సూచీకరణ, ప్రయోగదీపికలు ఆ రంగానికి ఎంతో ఎంతో ఉపయుక్తమైనాయి. గ్రంథాలయాలలో గ్రంథాల వర్గీకరణ, వాటి

అమరిక, నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను, చిక్కులను పరిశోధించారు. ప్రపంచంలోనే పేరెన్నికగన్న రష్యాలోని 'లెనిన్ లైబ్రరీ', అమెరికాలో ఐక్యరాజ్య సమితి, భారత ప్రభుత్వం సంయుక్తంగా నడుస్తున్న 'వాషింగ్టన్ లైబ్రరీ', మరికొన్ని ఇతర ప్రఖ్యాత లైబ్రరీలను సందర్శించి, అక్కడి శాస్త్రీయ విజ్ఞానాన్ని భారతదేశ గ్రంథాలయాలలో అనుసరణకు ఆయన గ్రంథాలను రచించారు.

వెంకటప్పయ్య రచించిన ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ సూచిక, శాస్త్రీయ వాఙ్మయ సూచిక మన గ్రంథాలయాలకు కరదీపికలు. కాకతీయ విశ్వవిద్యాలయానికి లైబ్రరీ సర్టిఫికెట్ కోర్సుకు ఆరు పుస్తకాలు, డిగ్రీ కోర్సుకు 12 పుస్తకాలు రాసిచ్చారు. గ్రంథాలయాల చట్టం రూపకల్పన వెలగా కీర్తికిరీటంలో కలికితురాయి! ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న గ్రంథాలయ చట్ట రూపకల్పనలో ఆయన నమూనా బిల్లు ఛాయలు లేకపోలేదంటే, 'లైబ్రరీ సైన్స్'పై ఆయన అవగాహనను అర్థం చేసుకోవచ్చు. రెండు సంపుటాలుగా 'ఇండియన్ లైబ్రరీ లెజిస్లేషన్' పుస్తకాన్ని రచించారు.

ఇక, ప్రముఖుడో, ప్రయోజకుడో మరణించిన తర్వాత ఆయన పేరిట పురస్కారాలను ప్రదానం చేయడం కద్దు. కానీ, ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు రాకపోయినా, వెంకటప్పయ్య గ్రంథాలయోద్యమ సేవలను ప్రజలు గుర్తించారు. అనంతపురం జిల్లాలోని ధర్మవరం కళాజ్యోతి అనే సంస్థ ఉత్తమ లైబ్రేరియన్లకు దాదాపుగా 25 సంవత్సరాలుగా ఆయన పేరిట పురస్కారాలు ప్రదానం చేస్తోంది. ఆయన సేవలకు గుర్తింపుగా గుంటూరు, తెనాలిలో రెండు వీధులకు ఆయన పేరు పెట్టారు. 2013 జూన్‌లో విజయనగరం జిల్లాలో ఆయన జన్మదినోత్సవం రోజున 50 గ్రామాలలో గ్రంథాలయాలను ప్రారంభించారు. అది చేసింది ఎవరో కాదు – వెలగా వెంకటప్పయ్యనే! అందువల్లనే ఆయన 'లివింగ్ లెజెండ్'.

వెలగా వెంకటప్పయ్యకు గ్రంథాలయోద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య పట్ల ఎనలేని అభిమానం. భారతదేశంలోనే గ్రంథాలయోద్యమానికి పునాదిరాళ్లు వేసిన ఘనతను తమిళనాడు గ్రంథాలయ సంఘం ప్రముఖులు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్‌కు కట్టబెట్టడాన్ని వెలగా సహించలేకపోయారు. రంగనాథన్ 1931లో రాసిన 'ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ



వాటిలో చెప్పుకోదగ్గరి 20వ శతాబ్దపు తెలుగు వెలుగులు. గత శతాబ్దంలో పరమపదించిన తెలుగు ప్రముఖుల పరిచయాలతో ఈ గ్రంథం రూపొందింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా వెలువడిన ఈ కోశంలోని రెండు భాగాలు 2005లో ప్రచురిత మయ్యాయి. వీటిని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారు. ఈ కోశంలో ఇంకా 3,4 భాగాలు వెలువడాల్సి ఉంది. మొత్తం కోశంలో 300 మంది ప్రముఖుల వివరాలు ఉన్నాయి. ఇక, 19వ శతాబ్ది తెలుగు వెలుగులలో దాదాపు 800 మంది ప్రముఖుల పరిచయాలు ఉన్నాయి. ఇది కూడా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా ప్రచురితం కావాల్సి ఉంది. 'గ్రంథాలయ సేవా నిరతులులో దాదాపు 300 మంది ప్రముఖుల వివరాలున్నాయి. 2008లో దీనిని ప్రచురించారు. ఇంకా అయ్యంకి వెంకటరమణయ్య, శరణు రామస్వామి చౌదరి, అడుసుమల్లి శ్రీనివాసరావు, జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి, వై. ఆదినారాయణ రెడ్డి, శనివారపు సుబ్బారావు, గుత్తికొండ రామబ్రహ్మం, నన్నపనేని వెంకటేశ్వర్లు, యడ్లపాటి వెంకట్రావు తదితరులు జీవిత చరిత్రలు వెంకటప్పయ్య గారి చేతుల నుంచే రూపుదిద్దుకున్నాయి.

## ఎలక్ట్రానిక్ జ్ఞాన యజ్ఞం

ఇప్పుడంతా టెక్నాలజీ యుగం, ఎలక్ట్రానిక్ మాధ్యమానిదే ప్రాధాన్యం. పౌర గ్రంథాలయ రంగం కూడా క్రమంగా ముద్రణ మాధ్యమం నుంచి ఎలక్ట్రానిక్ మాధ్యమం వైపు పరుగులు పెట్టాల్సిన సమయమిది. తెలుగు గ్రంథాలను డిజిటలైజ్ చేసి వెబ్‌లో పెట్టి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే యత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ జ్ఞాన యజ్ఞంలో వెంకటప్పయ్య గారు తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. ఎన్ఐఆర్‌డి (హైదరాబాద్) సాయంతో తెనాలి శాఖా గ్రంథాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ కియోస్క్‌ను ప్రారంభించారు. డిజిటలైజేషన్ ప్రాజెక్టు నిర్వహణ కోసం హైదరాబాద్‌లో ఏర్పడిన సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చరర్‌లో ఆయన క్రియాశీలక సభ్యులుగా ఉన్నారు. వెంకటప్పయ్య అమెరికాలోని పిట్స్‌బర్గ్ కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీలో యూనివర్సల్ డిజిటలైజేషన్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాథమికాంశాలను

చట్టాలను రూపొందిస్తూ వచ్చారు. భారత గ్రంథాలయ సంఘం కోరిక మేరకు మరో మాదిరి చట్టాన్ని ఆయన రూపొందించగా, 1989లో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సదస్సులో అది ఆమోదం పొందింది. డాక్టర్ వెంకటప్పయ్య రూపొందించిన 'మోడల్ స్టేట్ పబ్లిక్ లైబ్రరీ పాలసీ అండ్ మోడల్ పబ్లిక్ లైబ్రరీస్ ఆండ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ యాక్ట్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. గ్రంథాలయ చట్టాలకు సంబంధించి తన అపార అనుభవాన్ని, విజ్ఞానాన్ని రంగరించి ఐదు గ్రంథాలను వెలువరించారు. ఒడిషా, బీహారు రాష్ట్రాలలో అమలు చేస్తున్న ప్రస్తుత చట్టాలలో కొన్ని అంశాలను వెంకటప్పయ్య తయారు చేసిన మాదిరి చట్టాల నుంచే స్వీకరించారు.

## సంపాదకత్వంలో మేటి...

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య గారు ఓ విజ్ఞాన కోశం. గత రెండు వందల ఏళ్ల కాలంలో ముద్రించిన గ్రంథాలపై విశేషమైన అవగాహన ఉంది. ఏ గ్రంథం ఎప్పుడు అచ్చయిందో, దాని ఆనుపానులేమిటో ఆయన ఇట్టే చెప్పగలరు. ఈ అనుభవం వల్లనే కొందరు ప్రచురణ కర్తలు ప్రముఖ సాహితీవేత్తల, సాంస్కృతిక కర్తల ప్రముఖ సాహితీవేత్తల, సాంస్కృతిక వ్యక్తుల సంపూర్ణ రచనలను సంపుటాలుగా తెచ్చే బాధ్యతను వెంకటప్పయ్య గారికి అప్పగించారు. రేడియో అక్కయ్య న్యాపతి కామేశ్వరి, డాక్టర్ సంజీవదేవ్, నార్ల వెంకటేశ్వరరావు, శరణు రామస్వామి చౌదరి, జస్టిస్ ఆవుల సాంబశివరావు, చక్రపాణి, సర్ సిఆర్ రెడ్డి తదితర ప్రముఖుల రచనలు వెంకటప్పయ్య గారి సంపాదకత్వంలోనే వెలువడ్డాయి. గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య గారి సంపూర్ణ రచనలు వీరి సంపాదకత్వంలో 'గ్రంథాలయ జ్యోతి' పేరిట ప్రచురిత మయ్యాయి ఈ గ్రంథరాజం అప్పటి ఉపరాష్ట్రపతి వీవీ గిరి ప్రశంసలు అందుకుంది.

## తెలుగు వెలుగుల నిర్మాణం

జీవిత పరిచయ కోశాల నిర్మాణం డాక్టర్ వెంకటప్పయ్య గారి అభిమాన అంశాలలో ఒకటి. ఆయన చేతుల మీదుగా పలు కోశాలు వెలువడ్డాయి.



సైన్స్' అనే గ్రంథంలో 'ఆంధ్ర గ్రంథాలయోద్యమం దేశ రాజకీయ విష వలయంలో చిక్కుకుని, పుబ్బలో పుట్టి హస్తలో గిట్టిన పిచ్చికాయ వంటి'దని ఎద్దేవా చేశారు. తాను రాసిన 'అయ్యంకి జీవిత చరిత్ర'లో వెలగా వెంకటప్పయ్య రంగనాథన్ రాతలను చీల్చి చెండాడారు. మధ్యలో వచ్చిన రంగనాథన్ ఆంధ్ర గ్రంథాలయోద్యమాన్ని ఎద్దేవా చేయడం శుద్ధ తప్పు అని ఆయన సునిశితంగా ఖండించారు. నేను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నపుడు వెంకటప్పయ్య నాకు గ్రంథాలయాల అభివృద్ధికి ఎన్నో సలహాలు, సూచనలు ఇస్తూ వచ్చారు. ముఖ్యంగా అయ్యంకి జన్మదినం జూలై 24వ తేదీని ఆంధ్రప్రదేశ్‌లోని గ్రంథాలయాలన్నీ ఒక పండుగగా నిర్వహించాలనీ, ఆ దిశగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఆదేశాలు జారీచేయాలనీ వెలగా నన్ను కోరుతూ వచ్చారు. ఆ తీర్మానం చేయడం ఆలస్యమైనందున, ఆయన నాపై నిష్ఠురోక్తులు కురిపించేవారు.

చివరకు ఆయన కోరిన రీతిగా 2013లో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు తీర్మానం చేసి అయ్యంకి జన్మదినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా జరిపినప్పుడు వెంకటప్పయ్య కూడా ఆ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అది ఒక్కటే కాదు, అయ్యంకి కాంస్య విగ్రహాన్ని విజయవాడలోని ఒక కూడలిలో ప్రతిష్ఠించాలన్నది వెంకటప్పయ్య కోరిక.

– 'ఇండియా టుడే' 13.జనవరి 2015

# వెలగా వారితో...

మోదుగుల రవికృష్ణ, తెలుగు లెక్చరర్,
ఆర్.వి.ఆర్.ఆర్. విద్యా కళాశాల, గుంటూరు.

వెలగా వెంకటప్పయ్య గారి నుండి ఫోన్.

"రవికృష్ణ గారూ ! కవికొండల వెంకటరావు గారి ఫోటో అర్జంటుగా కావాలి. ఈ సాయంత్రానికి మెయిల్ పంపండి. ఇంకేంటి సంగతులు?"

"సార్ ! ఆయన ఫోటో నాకెక్కడ............?"

మాట పూర్తికాకుండానే ఫోన్ కట్.

చచ్చినట్టు ఆ ఫోటో సాయంత్రానికి కాకపోయినా, మర్నాటికన్నా వెళ్లేది.

ఫోన్ చేసి పంపినట్లు చెప్పేవాడిని.

"మంచిది"

"సార్ ! ఆ ఫోటోలో......."

అప్పటికే ఫోన్ కట్.

మళ్లీ రెండు రోజులకో, మూడు రోజులకో ఫోన్.

"రవికృష్ణ గారూ ! కొండబోలు బసవపున్నయ్య గారి గురించి ఒక పేజి వ్యాసం రాసి, ఫోటోతో మధ్యాహ్నం రెండులోపు మెయిల్ పెట్టండి."



ఆహ్వానించేవారు. వారిని ప్రోత్సహిస్తూ విజ్ఞాన భాండాగారాల సర్వతోముఖాభివృద్ధికి గట్టి పునాదులు వేశారు.

## పాఠ్య పుస్తకాల రచనలో అందెవేసిన చేయి

వెంకటప్పయ్య గారు గ్రంథపాలకులైనా అయన స్వతహాగా రచయిత. నిరంతర విజ్ఞాన అన్వేషి. కొత్త అంశాల అధ్యయనం, పరిశోధనలంటే ఆయనకు అత్యంత ప్రీతి. 1966 నుండి గ్రంథాలయ బోధనతో పాటు గ్రంథాలయ శాస్త్రం (లైబ్రరీ సైన్సు) అభ్యసించే విద్యార్థుల కోసం ప్రత్యేక రచనలు చేశారు. నీల్ కమల్ పబ్లికేషన్స్ (హైదరాబాద్) కోసం డిగ్రీ స్థాయిలో పాఠ్య పుస్తకాల పూర్తి సెట్టును రూపొందించారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) వారి కోసం మాస్టర్స్ డిగ్రీ కోర్సుకు సంబంధించి పౌర గ్రంథాలయాలు, గ్రంథాలయ చట్టం అనే అంశాలపై కొన్ని యూనిట్లు, వీడియో టేపులు తయారు చేసి అందచేశారు.

శ్రీవేంకటేశ్వర, కాకతీయ యూనివర్సిటీలకు సర్టిఫికెట్ కోర్సుకు సంబంధించి కొన్ని పాఠ్యాంశాలు సమకూర్చారు. విజయవాడలో గ్రంథాలయ శిక్షణాలయంలో రెండేళ్ళు ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆ కాలంలో పాఠ్యగ్రంథాల పూర్తి సెట్ తయారు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కోసం డిగ్రీ స్థాయికి చెందిన గ్రంథాలయం సమాజం అనే పాఠ్య పుస్తకానికి సంపాదకత్వం వహించారు.

## గ్రంథాలయ చట్టం అమలులో చొరవ

గ్రంథాలయాల పాలనలో ఆపార అనుభవం, అవగాహన కలిగిన డాక్టర్ వెంకటప్పయ్య వాటికి సంబంధించిన చట్టాలపై గట్టి పట్టున్న వ్యక్తి. ఇటీవలే పాండిచ్చేరి ప్రభుత్వం 'పౌర గ్రంథాలయ చట్టం ముసాయిదా' తయారీకి ఆయనను ఆశ్రయించింది. పౌర గ్రంథాలయ శాఖలో పనిచేస్తూ గ్రంథాలయ చట్టం అమలు చేయడంలో అయనెంతో నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఆ అనుభవంతోనే ఆయన ప్రస్తుత చట్టాలలోని లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్ది అచరణ సాధ్యమైన పద్ధతిలో 1979 నుండి మాదిరి పౌర గ్రంథాలయ

అగిపోయింది. అప్పటికి తెనాలిలో జూనియర్ కళాశాల లేదు. స్కూలు ఫైనల్ పూర్తి చేసిన రెండేళ్ళకు తెనాలిలో కాలేజి వచ్చింది. ఇంటర్మీడియట్ ఎలాగో పూర్తి చేసేటప్పటికి మళ్లీ సమస్య.. అప్పటికి ఇంకా డిగ్రీ కళాశాల లేదు. అలా అని గుంటూరు వెళ్ళి చదివే స్తోమత లేదు. మళ్లీ చదువాగిపోయింది.

## స్వయంశోధిత పరిశోధకుడు..

1956 సమయంలో వెంకటప్పయ్య గారు పై చదువుల కోసం నిరీక్షించకుండా దొరికిన ఉద్యోగంలో చేరిపోయారు. ఆపై ఉద్యోగం చేస్తూనే ప్రేవేటుగా డిగ్రీ, ఎం.ఏ., పిహెచ్.డి పూర్తి చేశారు. ఎంతో పట్టుదల, దీక్ష ఉంటే తప్ప ఇది సాధ్యం కాని పని. కానీ, ఆయన మాత్రం 1987 వరకు అటు ఉద్యోగ జీవితంలో తలమునకలవుతూనే విద్యా వ్యాసంగాన్ని కొనసాగించారు. మధ్యలో తన కలానికి పదును పెట్టారు. ఎన్నెన్నో రచనలు... ఆయన స్పృశించని రంగం లేదు. స్వయంగా ఆయా అంశాలను పరిశీలించి, పరిశోధించి విశేష రచనలు చేసేవారు. ఆయన రాసిన పలు అంశాలు ఆనాటి దినపత్రికల్లో నిత్యం వస్తుండేవి అదంతా ఆయన స్వయం కృషితోనే సాధ్యమైంది.

## చెరగని ముద్ర

చాలా మంది అతి సాధారణంగా 'బతికేస్తారు'. కానీ కొద్దిమందే పది కాలాల పాట చరిత్రలో గుర్తుండిపోయేలా 'జీవిస్తారు'. వెలగా అటువంటి కోవకు చెందిన వ్యక్తి. ఆయన 1969లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పదోన్నతి పొందారు. 1990లో పదవీ విరమణ చేశారు. ఆయన ఆ మధ్య కాలంలో పనిచేసిన ప్రతిచోటా తనదైన ముద్రవేశారు. ఎంతో చొరవ చూపుతూ, చాకచక్యం కనబరుస్తూ గ్రంథాలయాల ఉద్ధరణకు పాటుపడ్డారు. సొంత భవనాల నిర్మాణాల కోసం కృషి చేశారు. లైబ్రరీలలో తరచుగా సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాటిని సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్దారు. ప్రతి గ్రంథాలయంలోనూ ఏర్పాటు చేయించారు. లెక్కలేనన్ని ఉచిత గ్రంథాలను సేకరించి భద్రపరిచారు. వాటిని అందరికీ పరిచయం చేశారు. వీలు కుదిరినప్పుడల్లా కవులు, కళాకారులు, రచయితలను గ్రంథాలయాలకు



"సార్ ! నేను టీచింగ్ ప్రాక్టీస్‌లో బిజీగా ఉన్నాను. కొద్దిగ లేట్ అవుతుంది."

"సరే ! మధ్యాహ్నం మూడు లోపు పంపండి."

"సార్" అని ఆక్రందన.

'సార్'లో 'సా' అనేటప్పటికే ఫోన్ కట్.

ఇలాంటి ఫోన్ సంభాషణలు కొన్ని పదులు జరిగి వుంటాయి వెంకటప్పయ్య గారికీ, నాకూ.

మనం చెప్పే మాటలనో, మన అభ్యంతరాలనో పూర్తిగా వినకుండా ఎందుకు ఫోన్ పెట్టేస్తారు యీయన అని ఒక 'ఇది'గా ఉండేది నాకు.

బాబోయ్ ! తరువాత తెలిసింది వెంకటప్పయ్య గారి పద్ధతి ఎంత మంచిదో. అర నిమిషం నుండి 45 సెకన్లలోపు సమాచారం చెప్పేసి ఫోన్ పెట్టేయవలసిన సందర్భాలలో "ఆ ! ఏంటమ్మా యింకా విశేషాలు.........", "మరే రవికృష్ణా! నిన్న ఏం జరిగిందంటే.......", "నీకు వాడి సంగతి తెలుసుగా, ఎవరూ వాడేనయ్యా......" అని పది, ఇరవై, ముప్పై నిమిషాలు భారంగా సాగే ఫోన్ సంభాషణల సౌఖ్యం కొంత అనుభవించాక వెంకటప్పయ్య గారి పద్ధతి ఎంత మంచిదో అనుభవానికి వచ్చింది.

వెంకటప్పయ్య గారు నా పట్ల చూపిన అభిమానానికి ఎంత మేరకు అర్హుణ్నో తెలియదు. లంకా సూర్యనారాయణ గారు నన్ను పరిచయం చేసిన తీరు, మేమిద్దరం ఫ్రెండ్స్‌లాగా ఉండటం వారికి నా మీద ఆప్యాయత జనించడానికి కారణం అనుకొంటున్నాను.

మానవల్లి రామకృష్ణ కవి గారు తమను చూడవచ్చినవారు ఎంతటి చిన్నవారైనా 'ఏమండీ', 'గారూ' అని సంబోధించేవారట, తిరుమల రామచంద్ర గారికి పద్దానుగేళ్ల వయస్సున్నప్పుడు మానవల్లి వారిని దర్శించడానికి వెళ్లినప్పుడు అంత చిన్న పిల్లవాడిని కూడా ఆయన 'ఏమండీ' అనే సంబోధించారు. వెంకటప్పయ్య గారు కూడా వ్యక్తి ప్రత్యక్షంలోనూ, పరోక్షంలోనూ గౌరవ వాచకం లేకుండా మాట్లాడటం నాకు గుర్తు లేదు.

నేను గత ఎనిమిదేళ్లుగా చదివిన పుస్తకాలలో పాతికశాతం ఆయన వలనే చదివాను. ఎప్పుడూ ఏదో ఒక అసైన్‌మెంట్ ఇస్తుండేవారు. వాటి కోసం చదవవలసిన పుస్తకాలను సూచించేవారు. రాసే వరకూ రోజు ఉదయం 7 లోపు ఫోన్ చేసేవారు. వారం తరువాత రోజు విడిచి రోజు పోస్ట్‌కార్డ్స్ వస్తుండేవి. వదిలించుకోవడానికైనా రాయాలి కదా, రాయటానికి కొంతైనా చదవాలి కదా. అలా నేను చాలా పుస్తకాలు చదివే అవకాశం కలిగించారు.

గుంటూరుకు వస్తూ చేతిసంచీలో పుస్తకాలు తెచ్చేవారు. సూర్యనారాయణ గారికి ఇవ్వవలసినవి ఇచ్చి, నేను కనబడగానే ఆయనకు ఇవ్వకుండా సంచీలో ఉంచిన పుస్తకం తీసి యిస్తూ "ఇది మీకు" అంటూ నవ్వేవారు. అది సాధారణంగా నేను అంత వరకు చూడని, చదవని సరికొత్త పుస్తకమో, పాత పుస్తకమో అయిఉండి సంతోషం కలిగించేది.

వెంకటప్పయ్య గారు అప్పచెప్పే పనులు ఒక్కోసారి నాకు, సూర్యనారాయణ గారికి అమిత భారంగానూ, ఒత్తిడిగానూ ఉండేవి. పైగా వ్యవధి ఉండేది కాదు. నేను "ఏమిటండీ ! యీయన హడావిడి........." అని అటూయిటూగా మాట్లాడబోతే సూర్యనారాయణ గారు సౌమ్యసీరియస్‌గా ఇలా చెప్పేవారు.

"వారు అడిగారు మనం చేయాలి. అంతే. వెలగావారు అడిగేది కూడా అచ్చులోకి రావడానికే కదా. ఇప్పుడు మనం ఆయన అడిగిన సమాచారం యివ్వలేకపోతే పని అరకొరగా ముగుస్తుంది. మనకు చేతనయినంత వరకూ చేద్దాం."

ఒక్కొకసారి యిలా తొందర పెట్టడం వారి పని గురించే కాకుండా, ఎవరి కోసమో కూడా జరుగుతుండేది.

వెంకటప్పయ్య గారిలో నాకు నచ్చే మరో విషయం పుస్తకాలు కొనడం. వారికున్న ఖ్యాతి, హోదానుబట్టి వారికి అనేక పుస్తకాలు వస్తుంటాయి. అయినా వారు పుస్తకాలు కొంటారు. వారు కొన్న పుస్తకాలు రచయితల ద్వారా యింటికి పోస్టులో రావడం కూడా కద్దు. కొన్న పుస్తకాలు వారు దాచుకోరు. వచ్చిన పుస్తకాలు తూకానికి వెయ్యరు. ఆ పుస్తకాలను వారి పరిచితులలో ఎవరికి



గొప్ప 'సమాచార నిధి' వెలగా. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన స్వయంకృషితో, స్వయంశోధిత పరిశోధనలతో గ్రంథాలయాలను సాంస్కృతిక వారధులుగా రూపుదిద్దారు. గ్రంథాలయోద్యోగిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆయన ఏకంగా గ్రంథాలయోద్యమానికి వెన్నెముకగా నిలవడం వెనుక అపారమైన దీక్ష, పట్టుదల దాగి ఉన్నాయి. ఈ పక్షం 'విద్య'లో వెలగా వెంకటప్పయ్య జీవిత విశేషాలు.

## గ్రంథాలయాలకు వెలుగు.. వెలగా

గుంటూరు జిల్లా తెనాలిలో ఐతానగరం.. డాక్టర్ వెలగా వెంకటప్పయ్యగారి వీధి.. ఆ వీధిలోనే ఆయన నివాసం. ముదిమి మీదపడినా.. ఏదో దీక్షలో ఉన్న శక్తిలా ఆయన వేల పుస్తకాల మధ్య సరస్వతీ పుత్రునిలా కొలువు దీరి ఉంటారు. సాధారణంగా రోజుకు 24 గంటలని అందరికీ తెలిసిందే. కానీ, ఆయనలా.. ఆ పుస్తకాల మధ్య పరిశోధనల్లో మునిగి ఎంతసేపు ఉంటారో గమనిస్తే కనుక ఆశ్చర్యం వేస్తుంది. అదే సమయంలో.. మనం రోజులో ఎన్ని గంటలు వృథా చేస్తున్నామో కూడా తేలిగ్గానే అర్థమవుతుంది. మన జీవన విధానాన్ని కాలానుగుణంగా ఎంత పకడ్బందీగా తీర్చిదిద్దుకోవాలో ఆయనను చూసే నేర్చుకోవాలి. కృషి రూపెత్తిన ఆ మహా ఋషి పేరు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య గ్రంథాలయాలతో, సాహిత్యంతో ఏ కొద్ది పరిచయం ఉన్న వారెవరికైనా అయన ప్రాతఃస్మరణీయులు.

## పరీక్ష పెట్టిన చదువు...

జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు. జీవితంలో ఒక్కసారైనా అందరినీ అదృష్ట దేవత పలకరిస్తుందంటారు. ఏదో సమయంలో తలుపు తడుతుందని. కానీ వెంకటప్పయ్య గారి జీవితంలో అది తారస పడలేదు. ఆయన స్వయంకృషి, క్రమశిక్షణతో తన జీవితాశయాన్ని ఇటుకపై ఇటుక పెట్టి నిర్మాణం పూర్తి చేసినట్టు నిర్మించుకున్నారు. డాక్టర్ వెలగా వెంకటప్పయ్య సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. సరస్వతీ అనుగ్రహం ఉన్నా లక్ష్మీకళ కరువైంది. చదువుకునే సమయంలో అన్నీ ఆర్థిక ఇబ్బందులే. స్కూలు ఫైనల్‌తో చదువు



"రాష్ట్రంలో పౌర గ్రంథాలయశాఖ, వయోజన విద్యాశాఖలు వేర్వేరుగా ఏర్పడ్డాయి. రెండింటి మధ్య సహకారం, సమన్వయం లేవు. దీనివల్ల కొత్తగా అక్షరాస్యులైన వారు కొద్ది కాలంలోనే తాము నేర్చుకున్నది మర్చిపోతున్నారు. ఇప్పటికైనా వారిని సమీప పౌర గ్రంథాలయాలకు వచ్చేలా చేసి, తగిన పుస్తకాలు, వసతి సౌకర్యాలు కల్పించాలి. అప్పుడే ప్రభుత్వం వయోజన విద్యపై పెట్టే ఖర్చు సద్వినియోగం అవుతుంది. లేకుంటే లక్ష్యం, తద్వారా అక్షరం నీరుగారిపోక తప్పదు. ఇప్పటికే వ్యవస్థాపరంగా పెద్ద పొరపాటు జరిగింది. ఇకనైనా దీన్ని సరిదిద్దాల్సి ఉంది".

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య

# 'పుస్తకమే సమస్తం'

ఆయన అక్షరం - అక్షరం పేర్చి, గ్రంథాలయోద్యమాన్ని రూపుదిద్దారు. గ్రంథాలయోద్యమంపై ఆయనది అచ్చమైన తెలుగు సంతకం. ఆయన జీవితం మొత్తం గ్రంథాలయాల ఉద్ధరణకై అంకితమైంది. ఆయన ఆహారం, ప్రాణం, అన్నీ ఉద్యమం కోసమే. వయోజన విద్య ద్వారా ప్రజానీకానికి ఆయన అందిస్తున్న విజ్ఞాన వికాసాలు ఎంతో విలువైనవి, వెలకట్టలేనివి. ఇంత అని చెప్పలేనివి. అందుకే ఆయనను 'నడిచే గ్రంథాలయం', 'నడిచే విజ్ఞాన సర్వస్వంగా' తెలిసిన వారు అభివర్ణిస్తుంటారు. అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి, వావిలాల గోపాలకృష్ణ, వీరంతా గ్రంథాలయోద్యమ పితామహులైతే వెలగా వెంకటప్పయ్య వారి వారసుడు. గ్రంథాలయాలకు ఆయనో వెలుగు. ఆయన కృషి రూపెత్తిన ఋషి, చిరునవ్వుతో పలకరించే ఓ తెలుగక్షరం. తన పేరుకు మారుపేరుగా గ్రంథాలయాలను నిలుపుకొన్న



ఏ సబ్జెక్టు ఇష్టమో గుర్తుంచుకొని యిచ్చేవారు. ఒకసారి వారు పెద్ద సైజులో బొమ్మలతో అందంగా ముద్రించిన బైబిల్‌ను ఒకటి కాదు, రెండు ప్రతులు కొని ఒక ప్రతిని అన్నమయ్య గ్రంథాలయానికి, రెండో ప్రతిని వారి ఇంటి ఎదురుగాఉన్న లూథరన్ చర్చికి బహూకరించారు.

గుడిలో, గ్రంథాలయంలో వారితో కూర్చున్నప్పుడు దొరికిన అతికొద్ది విరామంలో చెప్పిన తెనాలి కబుర్లు, 'మిసిమి' ఆలపాటి రవీంద్రనాథ్, చలం, కొకు, త్రిపురనేని రామస్వామి చౌదరి, స్వామి శివశంకరస్వామి, నోరి నరసింహశాస్త్రి, స్థానం నరసింహారావు, త్రిపురారిభట్ల వీరరాఘవస్వామి, మాధవపెద్ది వెంకట్రామయ్య, చక్రపాణి - ఇలాంటి పెద్దమనుషుల విశేషాలన్నీ ఎప్పటికప్పుడు నేను రాసుకొనిఉంటే ఒక సంపుటం తయారయ్యేది. వస్తువు ఎదుట ఉన్నప్పుడు విలువ తెలియదు.

ఆయన కనుమరుగు కావడానికి రెండు రోజుల ముందు ఫోన్ చేశారు.

"రవికృష్ణ గారూ ! మనం పెద్ద ప్రాజెక్టు చెయ్యబోతున్నాం. కనీసం రెండు సంవత్సరాలు పడుతుంది చెయ్యడానికి. విశాఖపట్నం వెళుతున్నాను. జనవరి రెండు గుంటూరు వస్తాను. వివరంగా మాట్లాడుకుందాం" అన్నారు.

వారు రాలేదు. జనవరి రెండు మాత్రం వచ్చింది.

వెంకటప్పయ్య గారు ఓల్డ్ మెషీన్. కాదనను. కానీ, అది సూపర్ వర్కింగ్ కండిషన్‌లో ఉన్న ఎమ్డెన్‌లాంటి మిషన్. ప్రూఫులు దిద్దుతూ దిద్దుతూ వీరేశలింగం గారు మరణించినట్లు, పొలం దున్నుతూ దున్నుతూ రైతు మేడికోల మీదకు ఒరిగిపోయినట్లు వెంకటప్పయ్య గారు కూడా...

వయసు మళ్లిన యువకులు, ఏం చేయాలో తోచక కాలం ఎలా గడపాలో తెలియకుండా గడిపేవారు ఎన్నడూ అర్థం చేసుకోలేని మహామూర్తి వెలగా వెంకటప్పయ్య గారు.

# ఆత్మీయుని గురించి...

వెలగా వారి గురించి ఏమి రాసేది నేను.

మది నిండా మెదిలే జ్ఞాపకాలు

గుండె నిండా నిండిన దిగులు

కళ్ల నిండా తొణికే నీళ్లు

Salute to that Great Soul.

ఒక చిరకాల మిత్రుడు
డా॥ వెలగా వెంకటప్పయ్య వీధి
దేవాపురం, గుంటూరు



ఈ లోకం నుంచి నిష్క్రమించారు. ఆయన సేవలను అందరూ కొనియాడతారు... అది కాదు కావాల్సింది....ఏ లక్ష్యం కోసం ఆయన నిరంతరం శ్రమించారో, ఏ ఆశయాల కోసం పాటుపడ్డారో, వాటిని కొనసాగించాలి. కనీసం గ్రంథాలయ సంస్థల వంటి పవిత్రమైన వ్యవస్థలకు నామినేటెడ్ పదవుల్లో ఆ రంగానికి చెందినవారినే నియమించే సంప్రదాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. అందుకు రాజకీయ నాయకులు పూనుకోవాలి. ఆనాడే వెలగాకు నిజమైన నివాళి ఇచ్చినట్టు కాగలదు....

తెనాలి ప్రచురణలు సంస్థను మేము ఏడాదిన్నర క్రితం ప్రారంభించిన సందర్భంలో నిండు మనసుతో మమ్ములను ఆశీర్వదించిన మా స్ఫూర్తిప్రదాత, ఆత్మీయులు వెలగా వెంకటప్పయ్యకు మనఃపూర్వక అంజలి ఘటిస్తూ....

బి.ఎల్. నారాయణ
చిలువూరు సురేష్
తెనాలి ప్రచురణలు, తెనాలి

## వెలగల వెలగా

కం॥ ‘వెల’గా, గ్రంథతతికి ‘కో
వెల’గా, తన హృదయమిచ్చు విద్వన్మణి శ్రీ
‘వెలగా వెంకట’ యశమ్ము
*వెలగాలి నిరంతరమ్ము **విద్యుద్గిరిగా !

– ఎన్.ఆర్. తపస్వి

* ఐచ్ఛిక ప్రయోగం.
** విద్యుద్గిరి = కాంతి పర్వతం (కోహినూర్)

అవసరమైన విజ్ఞానం, ప్రభుత్వాలకు అవసరమైన గ్రంథాలయ చట్టాల రూపకల్పనే కాదు, బాలసాహిత్యం, ప్రముఖుల జీవితచరిత్రలు, నిఘంటువుల రూపకల్పనలో నిత్యం తలమునకలై ఉండేవారు. ఉద్యోగ విరమణ చేశాక గడచిన పాతికేళ్లలో ఆయన చేసిన అక్షరయజ్ఞం వెలకట్టలేనిది.

అంతటితోనే గ్రంథాలయాలు వెలిగిపోతాయా? అనే ప్రశ్న ఎవరైనా వేస్తే కాదని నిస్సందేహంగా ఆయనే చెప్పేవారు. సారస్వత సేవతో జనచేతనకు దోహదపడే గ్రంథాలయాలకు జవజీవాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదయితే, అందుకు వారధిగా నిలవాల్సింది రాష్ట్ర గ్రంథాలయ పరిషత్, దాని అనుబంధ జిల్లా శాఖలు. స్థానిక సంస్థల్నుంచి జమపడాల్సిన గ్రంథాలయ సెస్సును క్రమం తప్పక వచ్చేలా చూసుకుంటూ అవసరమైన పుస్తకాల కొనుగోలు, చదువరులకు కావాల్సిన వసతుల కల్పనలో జిల్లా గ్రంథాలయ సంస్థల బాధ్యత ఎంతగానో ఉంది. నామినేటెడ్ పదవులు రాజకీయ నాయకుల పునరావాసం కోసం అన్నట్టుగా తయారైన నేటి వ్యవస్థలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ల పదవులను రాజకీయులు తమ అస్మదీయులతో భర్తీ చేస్తుంటే ఉద్యమకారులు మనస్తాపానికి గురయ్యేవారు. గ్రంథాలయాలకు ఎంతగానో సేవచేసిన వ్యక్తులనే ఆయా పదవుల్లో నియమించాలని చట్టం కచ్చితంగా నిర్దేశిస్తున్నా, మన రాజకీయులకు ఏనాడూ చెవికెక్కింది లేదు. హైకోర్టును ఆశ్రయించి అలాంటి నియామకాలపై మొట్టికాయలు వేయించే అవకాశమున్నా, పుస్తకంతో మినహా మరే సమస్తంతో పనిలేని వెలగా లాంటి సున్నిత మనస్కులు వివాదాలకు ఎందుకు దిగుతారు? రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవికి వెలగాకు మించిన అర్హులు ప్రస్తుత తరంలో ఉంటారని ఎవరూ అనుకోరు...ఆ పదవి సంగతలా ఉంచినా కనీసం జిల్లా గ్రంథాలయ సంస్థకయినా అలాంటి మహానుభావుణ్ణి చైర్మన్‌గా నియమించి, గ్రంథాలయాలకు పట్టిన చెదలను నిర్మూలించేందుకు కనీస సహకారాన్ని వ్యవస్థ అందించలేకపోయింది.

గ్రంథాలయాల అధిపతులుగా ఆ రంగంలోని నిస్వార్థ సేవకులు బాధ్యతలు చేపట్టే రోజుకోసం వెలగా ఎంతగానో ఎదురుచూశారు. ఆ రోజు రాకుండానే ఆయన మనల్నే కాదు, అత్మీయ నేస్తాలైన పుస్తకాలతో సహా అన్నిటినీ వదిలి



# ధన్యజీవి

క్షీణించిపోతున్న గ్రంథాలయాల మనుగడ కొరకు చివరి వరకు తపన పడిన శ్రీ వెలగా వెంకటప్పయ్య గారు ధన్యజీవి. యావద్భారత గ్రంథాలయోద్యమ చరిత్ర సగౌరవంగా స్మరించుకొనే అయ్యంకి వెంకట రమణయ్య రగిలించిన, తరువాతి తరానికి అందించిన స్ఫూర్తి వెలగా వెంకటప్పయ్య. తనని వారసునిగా గుర్తించిన అయ్యంకి వారి ప్రతిష్ఠ మాసిపోకుండా పేరు నిలబెట్టారు వెలగా వారు. పాత తరానికి చెందిన పుస్తకాల గురించి, నిఘంటువుల మీద వారికున్న సాధికారత ఆశ్చర్యం కల్గిస్తుండేది. మేం కలిసినప్పుడు పుస్తకాల గురించి, మంచి పుస్తకాల పునర్ముద్రణ గురించి తప్ప వేరే సంగతులు వారి నుండి వచ్చేవి కావు. ఆంధ్రుల తొలి అకారాది నిఘంటువు 'ఆంధ్రదీపిక'ను మా ఫౌండేషన్ ప్రచురించడానికి వెలగా వెంకటప్పయ్య గారే ప్రేరణ. గుర్తుపెట్టుకొని మంచి పుస్తకాలను తరచూ పంపుతూ ఉండేవారు.

పెద్దరికం ఉట్టిపడే మాట, నడవడిక, గ్రంథాలయాల బాగు తప్ప ఇంకొక విషయం ఎరుగని కార్యదీక్షాపరులు వెంకటప్పయ్య గారి ఆకస్మిక అంతిమ ప్రయాణం ఆప్తులెవ్వరూ ఊహించనిది. తట్టుకోలేనిది.

బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, చైర్మన్
బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్, గుంటూరు

# పదవీ విరమణ చేసి పాతికేళ్ళు

రాష్ట్ర ప్రభుత్వ పౌర గ్రంథాలయశాఖలో పదవీ విరమణ చేసి పాతికేళ్ళయింది (1990). ఇన్నేళ్ళలో ఏమి చేశాం అనుకుంటే – సంతృప్తిని, ఆనందాన్ని కలిగించే అంశాలు, విఫలమైన సందర్భాలూ కొన్ని లేకపోలేదు. ప్రధాన వ్యాపకంగా– పరిశోధన విద్యార్థులకు, పత్రికాధిపతులకు గ్రంథాలు, రచయితలు, ప్రముఖ వ్యక్తులపై సమాచారం అందించడం. గత 200 సం. నుంచి ప్రచురించిన తెలుగు గ్రంథాలతో ఇంతో అంతో పరిచయం కలిగి ఉండడం.

రచనలు : సంపాదకత్వాలు : సంకలనాలు
గ్రంథాలయ, సమాచార విజ్ఞాన రంగాలు

- గ్రంథాలయ, సమాచార విజ్ఞానంలో డిగ్రీ స్థాయి వరకు అన్ని అంశాలపై పూర్తిగా పాఠ్యగ్రంథాల రచన, ప్రచురణ.



డాక్టరు వెలగా వెంకటప్పయ్యను సత్కరిస్తున్న
మాజీ శాసన సభాపతి
శ్రీ నాదెండ్ల మనోహర్,
తెనాలి టైమ్స్ వెంకటేశ్వరరావు గారు.

## మా మాట

గ్రంథాలయం ఒక సజీవమూర్తి...ఒక చైతన్య స్రవంతి. జాతీయ సంపదలో ముఖ్యమైన భాగం. జీవితానికీ, సాహిత్యానికీ సంబంధం చేకూర్చటంలోనూ, శాస్త్రానికీ, సమాజానికీ సామీప్యం కల్పించటంలోనూ గ్రంథాలయం సంధాతగా పనిచేస్తుంది. గ్రంథాలయ స్థాపన, నిర్వహణ, అభివృద్ధి ఒక ఉద్యమంగా బయలుదేరినపుడు ఈ ఫలితం దేశ భవిష్యత్తును మార్చివేస్తుంది.

ఈ శతాబ్ది ఆరంభంలో సాగిన గ్రంథాలయ ఉద్యమం అంతటి ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రంథాలయోద్యమం తనంత తాను పెరిగి స్వాతంత్ర్యోద్యమం, ఆంధ్రోద్యమం, సహకార ఉద్యమం, స్వదేశీ ఉద్యమం, వయోజనవిద్య ప్రచారానికి దోహదపడింది. గ్రంథాలయం ఉద్యమ వ్యాప్తికి విశేషకృషి చేసిన అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ పితామహునిగా గుర్తింపును పొందారు. ఆ తర్వాత పాతూరి నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య, అడుసుమల్లి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లాలో శరణు రామస్వామి చౌదరి వంటివారు ముందు తరం బాటలోనే పయనించారు. ఆ కోవలోనే గ్రంథాలయ ఉద్యమ ప్రముఖునిగా జాతీయస్థాయిలో గుర్తింపు పొంది ఆధునిక గ్రంథాలయ పితామహునిగా, గ్రంథాలయ గాంధీగా మన్ననలందుకున్నారు వెలగా వెంకటప్పయ్య. పుస్తకం ఆయనకు ప్రియమైన నేస్తం. గ్రంథాలయ ఉద్యమజ్యోతికి అరచేతులు అడ్డుపెట్టి నిరంతరం ఆ వెలుగులు ప్రసరించేందుకు కృషి చేయటమే కాదు, గ్రంథాలయ నిర్వహణకు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మా మాట | 5 |
| 2. | వెలగల వెలగా – ఎన్.ఆర్. తపస్వి | 7 |
| 3. | పుస్తకమే సమస్తం | 8 |
| 4. | వెలగా ఇంటర్వ్యూ | 18 |
| 5. | ఆయన 'వెలగా'లి – డా॥ ఎన్. గోపి | 22 |
| 6. | ఇవాళ ఆయన ఉత్తరం రాలేదు – డా॥ ఎన్. గోపి | 24 |
| 7. | పలికే పుస్తకం – మండలి బుద్ధప్రసాద్ | 26 |
| 8. | పుస్తకమంటే పులకించే పుస్తక ప్రియుడు – డా॥ వెల్చాల కొండలరావు | 30 |
| 9. | గ్రంథాలయోద్యమానికి వెన్నెముక – బి.ఎల్. నారాయణ | 32 |
| 10. | గ్రంథాలయ సాహితీమూర్తి – సన్నిధానం నరసింహశర్మ | 35 |
| 11. | గ్రంథాలయ గాంధీ – తుర్లపాటి కుటుంబరావు | 38 |
| 12. | వెలగా వారితో... – మోదుగుల రవికృష్ణ | 42 |
| 13. | ఆత్మీయుని గురించి... | 46 |
| 14. | ధన్యజీవి – బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి | 47 |
| 15. | పదవీ విరమణ చేసి పాతికేళ్ళు | 48 |




- జగద్విఖ్యాతమైన డి.డి.సి 21: ఎ.ఎ.సి.ఆర్. 2, ఇఫ్లా, యునెస్కో గైడ్‌లైన్స్ తెలుగు సేత.
- గ్రంథాలయ, సమాచార విజ్ఞానశాస్త్రంపై విజ్ఞాన సర్వస్వకోశాల (ఎన్‌సైక్లోపీడిక్ డిక్షనరీల) సంకలనం.
- ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమ చరిత్ర, ప్రముఖ గ్రంథాలయాలు, గ్రంథాలయ సేవానిరతులు, తెలుగు ముద్రణ, ప్రచురణపై సమగ్ర చారిత్రక గ్రంథాలు సచిత్రంగా, సాధికారికంగా ప్రచురణ.

## 1.2 భాషా, సాహిత్యరంగాలు

- శంకర నారాయణ, సి.పి. బ్రౌన్ నిఘంటువుల పరిష్కరణ. మూడువేల నూతన పదాల చేర్పు.
- బాలల కోసం మెగా పెద్దబాల శిక్ష (ఏక విషయ విజ్ఞాన సర్వస్వం), 12 శతకాలకు టీకా తాత్పర్యాలు, వ్యాఖ్య.
- బాలల కోసం – 30 వేల తెలుగు సామెతలు, 1000 తెలుగు బాలల జానపద గేయాలు, 3 వేల పొడుపు కథలు, 15 వేల జాతీయాలు (పదబంధాలు) సేకరణ, పరిష్కరణ, ప్రచురణ.
- బాలల కోసం సచిత్రంగా 40 గ్రంథాల రచన, 120 గ్రంథాలకు సంపాదకత్వం
- నార్ల, ఆవుల, సి.ఆర్.రెడ్డి, కొసరాజు, చక్రపాణి, న్యాయపతి, అయ్యంకిగార్ల సంపూర్ణ గ్రంథాల ప్రచురణ.
- దాదాపు 5 వేల మంది తెలుగు ప్రముఖుల పరిచయాలు, ఫొటోలు సేకరణ. 3 వేల పరిచయాల ప్రచురణ.
- రచనలు, సంపాదకత్వాలు, సంకలనాలు కలిపి గత 25 సం.కాలంలో 50 వేల పుటలకు పైగా ఆంధ్రాంగ్ల భాషలలో పదవీ విరమణ చేశాక ప్రచురణ.
- ఉద్యోగ జీవితంలో 10 వేల పుటల ప్రచురణ.

## 2. గ్రంథాలయ రంగ ప్రగతికి చేయూత

- ఢిల్లీ గ్రంథాలయ సంఘ కోరికపై మాదిరి పౌర గ్రంథాలయ చట్ట రూపకల్పనపై రాజా రామమోహన్‌రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ సహకారంతో ఢిల్లీ, లక్నో, చెన్నైలలో సదస్సుల నిర్వహణ. ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, బీహార్, పాండిచ్చేరి రాష్ట్రాల పౌర గ్రంథాలయ చట్ట నిర్మాణానికి తోడ్పాటు.
- విదేశీ మిత్రుల సాయంతో కొల్లూరు (నన్నపనేని అయ్యన్‌రావు), పొన్నపల్లి (పి.యస్. సోమయాజులు), ఉయ్యూరు (మైనేని గోపాలకృష్ణ) గ్రామాలలో 25 లక్షల రూ.లతో గ్రంథాలయ భవనాల నిర్మాణానికి చేయూత.
- ద్వివేదుల విశాలాక్షి, కొల్లి శారద, ఆర్.ఎస్. సుందరం, ఆలపాటి బాపన్న, తుమ్మల వెంకటేశ్వరరావు, ఎన్.వి. రమణయ్యగారలు అందించిన సుమారు 20 వేల గ్రంథాలు వివిధ గ్రంథాలయాలకు అందజేత.
- గుంటూరులోని అన్నమయ్య గ్రంథాలయానికి తిరుమల – తిరుపతి దేవస్థానం నుంచి ఏటా రూ. 3 లక్షల గ్రాంటు సంపాదించడంలో కీలకపాత్ర. ఈ లైబ్రరీకి సుమారు 5 వేల గ్రంథాల బహూకరణ.
- సారస్వత నికేతనం, వేటపాలెం; బ్రౌన్ గ్రంథాలయం, కడప; శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషానిలయం హైదరాబాదు మొదలైన వాటి ప్రగతికి చేయూత. విశాఖలో సి.ఎస్.ఆర్. అమలుపై తీవ్రప్రయత్నం.

## 3 ధర్మనిధుల (ఎండౌమెంట్స్) ఏర్పాటుకు చేయూత

- జాతీయ స్థాయిలో ప్రొఫెసర్ కౌలా ధర్మనిధి 1973 నుంచి నిర్వహణ. గ్రంథాలయ సేవా నిరతులను స్వర్ణ పతకాలతో సత్కరించడమేగాక, విద్యార్థులకు ఉపకారవేతనాలు, గ్రంథాల, పత్రికల ప్రచురణ.
- మద్రాసు, అలీఘర్, జమ్మూ యూనివర్సిటీలలో, ఢిల్లీ గ్రంథాలయ సంఘంలో, గుంటూరులోని శ్రీ వెంటేశ్వర దేవస్థానంలో ప్రతి ఏటా ప్రొఫెసర్ కౌలా ధర్మనిధి నుంచి ఉపన్యాసాలు నిమిత్తం ఒక్కోచోట, లక్ష రూ. మూలనిధి ఏర్పరచడం. – చిలుమూరులో చక్రపాణి –కొలసాని ఫౌండేషన్ ఏర్పాటు.





సతీమణి నాగేంద్రమ్మగారితో డాక్టరు వెలగా

తొలి ముద్రణ : జనవరి 2015

ప్రతులు : 500 కాపీలు

మూల్యం : అమూల్యం

తెనాలి ప్రచురణలు
22-6-78, 2 ఫ్లోర్, లక్ష్మీసదన్, కొత్తపేట, తెనాలి
సెల్ : 9550930789

- ఆలపాటి రవీంద్రనాథ్‌గారి సహకారంతో తెనాలి శాఖా గ్రంథాలయంలో ఆలపాటి కళావతి రవీంద్రపీఠం (ధర్మనిధి) రు. 2.5 లక్షలకు పైగా మూలనిధితో ఏర్పాటు. అక్కడనే ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ, సమతారావు, కొండూరిగార్ల పేరిట ధర్మనిధుల ఏర్పాటు. జస్టిస్ ఆవులగారిచే రెండు కంప్యూటర్ల బహూకరణ.
- అలాగే రేపల్లె శాఖా గ్రంథాలయంలో డాక్టరు పరుచూరి రామకృష్ణ పీఠం(ధర్మనిధి) రెండు లక్షల రూ మూలనిధితో ఏర్పాటు.
- ఎన్.ఐ.ఆర్.డి., హైదరాబాద్ వారి సాయంతో తెనాలిలో ఇన్ఫర్మేషన్ కియోస్క్ స్థాపన.
- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అయ్యంకి వెంటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, దాశరథి, పర్వతనేని గంగాధరరావు పేర్లతో ఒక్కొక్కరి పేర పాతికవేలు రూ.తో ధర్మనిధి ఏర్పరచడం.
- అయ్యంకి-వెలగా ధర్మనిధి గుంటూరు శ్రీవెంటేశ్వర దేవస్థానంలో నాలుగు లక్షల రూపాయలతో మూలనిధి ఏర్పరచి ప్రతి ఏటా సాహిత్యవేత్తలను, గ్రంథాలయ సేవానిరతులను సత్కరించడం,
- పావులూరి ట్రస్టు ద్వారా ఆదర్శ దంపతులను, విద్యావేత్తలను, సమాజ సేవకులను ఘనంగా గౌరవించడం.

## 4. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఇతరాలు

- సాహిత్య అకాడెమీ, రాజా రామమోహనరాయ్ లైబ్రరీ ఫౌండేషన్, నేషనల్ బుక్ ట్రస్టు, బాలసాహిత్య పరిషత్‌ల సాయంతో దాదాపు 30కి పైగా గోష్ఠులు, సదస్సులు ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో నిర్వహణ.
- చింతా దీక్షితులు, నార్ల, అయ్యంకి, భూపతిరాజు, కాళ్ళకూరి, చక్రపాణిగార్ల శతజయంతి ఉత్సవాలు; త్రిపురనేని, అయ్యంకి 125వ జయంతి ఉత్సవాల నిర్వహణ. తెనాలిలో చక్రపాణి కాంస్య విగ్రహ స్థాపన.

- మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో గల మూడు ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాలయాలను దర్శించే భాగ్యం.
- భారతదేశం (అండమాన్, 5 ఈశాన్య రాష్ట్రాలు) లో అన్ని ప్రముఖ గ్రంథాలయాలను చూడగలగడం.
- తెలుగు ముద్రణ విధాత విలియం కేరీ మ్యూజియం (శ్రీరామపురం – కోల్‌కతా) పలుసార్లు దర్శించడం. ప్రతి ఏటా రెండు మాసాల పెన్షన్‌తో 2 పౌరగ్రంథాలయాలకు, సంక్షేమ కార్యక్రమాలకు సాయపడడం.

ప్రయత్నాలు – సఫలంకాని సత్కార్యాలు :

- తెనాలిలో సర్ ఆర్థర్ కాటన్ పేరిట హైటెక్ పౌర గ్రంథాలయ భవన సముదాయ నిర్మాణం.
- 1905లో తెనాలిలో ప్రారంభమైన ఆంధ్ర రత్న గ్రంథాలయం నిర్జీవమై ఉండగా – దాన్ని పునరుద్ధరించడం.
- పౌర గ్రంథాలయ చట్టాన్ని ప్రయోజనకరంగా, పారదర్శకత, జవాబుదారీ తనం గుర్తించడం.
- నేటి గ్రంథాలయ సంఘాలు చందాలయ సంఘాలు, స్వప్రయోజక శకటాలుగా, సొంత ప్రచార వాహనాలుగా కాక, గ్రంథాలయ వ్యవస్థపై వాచ్ డాగ్స్‌గా ఉండేట్లుగా, సమాజ హితంగా చేయడం.
- గ్రంథాలయాలపై వినియోగదారులలో విశ్వసనీయత పెంపొందించడం. సిబ్బంది పనితీరుపై మూల్యాంకన.



స్మృతి సంచిక

గ్రంథాలయ గాంధీ

# వెలగా వెంకటప్పయ్య



## నివాళి